నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
సోమవారం | అక్టోబర్ 28. 2024 | www.navatelangana.com

ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ న్యూ ఊషు అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ న్యూ ఊషు అసోసియేషన్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించారు. న్యూ ఊషు అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.మహబూబ్‌నగర్ జిల్లా అసోసియేషన్ అసోసియేషన్లో హైదరాబాద్ ఉషు అసోసియేషన్ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ అండ్ అబ్జర్వర్ మహమ్మద్ ఇమాన్ మరియు ఊషు అసోసియేషన్ తెలంగాణ హైదరాబాద్ నుంచి ట్రెజరర్ ఎస్ పరమేష్ మహబూబ్‌నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా బాలరాజు,వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ గెస్ట్‌గా చిన్న వీరయ్య ,వూఫ్ కమిటీ సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా ఎండి జాంగిర్ పాషా ఖాద్రి, జనరల్ సెక్రటరీగా ఎండి వాజిద్ అలీ ట్రెజరర్ గా ఉమర్ బిన్ సాలం ఉపాధ్యక్షులుగా కనకం యాదవ్ , అబ్దుల్ నబీ ఎండి ఇస్మాయిల్ ,జి కృష్ణయ్య ,జాయింట్ సెక్రెటరీ కేశవ్ గౌడ్, నాగరాజు గోపాల్ , సయ్యద్ ,ఖలీల్ , సురేందర్ ,ఎండి అర్ఫత్ , ఎగ్జిక్యూటివ్గా మెంబెర్స్ ఎర్రోళ్ల వెంకటస్వామి, శివకుమార్ ,వెంకటేష్ ,మోసిన్, హర్ష జమీల్ తదితరులు ఎన్నుకోబడ్డారు. వారిని శాలువాలతో సన్మానించారు. ఫోటో 5

తెలంగాణ జిల్లాల క్రికెటర్లకు న్యాయం చేయాలి

- టీడీసీఏ అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మన్ ఎ.వెంకటేశ్వర్ రెడ్డి



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

క్రికెట్ లో తెలంగాణ జిల్లాల క్రీడాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రికెట్ క్రీడాకారుడిగా, శాట్ చైర్మన్ గా ఆరేళ్లపాటు తనవంతు క్రీడాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. తెలంగాణ జిల్లాల్లోని క్రికెట్ క్రీడాకారులను హెచ్ సీ ఏ పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు 216 క్లబ్లు ఉంటే జిల్లాలకు కేవలం 8 జట్లు ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు నూతన అసోసియేషన్ ఏర్పాటు, గుర్తింపు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ క్రీడాకారులను న్యాయం చేయాలనే ఉద్దేశంతో టీడీసీఏ ఏర్పడిందన్నారు. టీడీసీఏ ఆధ్వర్యంలో గ్రామీణ క్రికెటర్ల నైపుణ్యాన్ని వెలికితీయడానికి టోర్నమెంట్లు నిర్వహిస్తామని అన్నారు. మహారాష్ట్రలో మూడు, గుజరాత్ లో రెండు క్రికెట్ సంఘాలు ఉన్నాయని, తెలంగాణ జిల్లాలకు కూడా ప్రత్యేక క్రికెట్ అసోసియేషన్ ఉండాలని కోరారు. అందువల్ల టీడీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇవ్వాలని కోరారు. జిల్లాల క్రీడాకారుల న్యాయం కోసం అవసరమైతే ధర్నాలు, ఆందోళనలు చేపడుతామని అన్నారు. తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ కోసం ఇటీవలే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నీ కలిసి విన్నవించినట్లు తెలిపారు. టీడీసీఏ ఏర్పాటైన తర్వాతనే హెచ్ సీ ఏ మహబూబ్నగర్ జిల్లా పర్యటనకు వచ్చిందన్నారు. సమావేశంలో సీనియర్ క్రీడాకారులు రఘువర్ధన్ రెడ్డి, నవీన్, ఎండి. రియాజుద్దీన్, రాంచందర్ నాగిరెడ్డి, నవాజ్, ఎండి. రషీద్, వెంకట రమణ, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధనకు సమరానికి సిద్ధం కండి

- ఎన్ఎఫ్ఐడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మహిళల హక్కుల సాధనకై మహిళా లోకం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) మహబూబ్ నగర్ జిల్లా మహిళల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉస్తెల సృజన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతుందని అబ్బుర పడుతున్న నేటి సమాజంలో మహిళలపై వికృత రూపంతో కొత్త పుంతలు తొక్కుతూ మహిళల మన ప్రాణాలకు రక్షణ లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పాలకులు అనుసరిస్తున్న మద్యం విధానంతో పచ్చని కుటుంబ వ్యవస్థ విధ్వంసం అవుతూ యువతను చెడు వ్యసనాలకు ప్రేరేపితం అవుతున్నారని అన్నారు. మహిళలపై రోజురోజుకు హింస దాడులు అత్యాచారాలు లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని మహిళల మాన ప్రాణాల రక్షణకు ఎన్ని చట్టాలు వచ్చినా స్త్రీలపై అఘాయిత్యాల పరంపర ఆగడం లేదన్నారు. మహిళ కుటుంబంలో సమాజంలో రాజకీయ పాలన రంగాల్లో తీవ్రమైన వివక్షకు గురవుతుందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ అంశం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే ఉపయోగపడుతుందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు మహిళా లోకానికి ఇచ్చిన వాగ్దానాలను అన్నిటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఇందిరా,జిల్లా నాయకులు కొండి కంటి పద్మావతి,గాయని కే.శ్యామల,సుగుణ,శశికళ, లక్ష్మి గీతమ్మ, రాధ,అరుణ, శేషికళ, జాహిదబేగం, వెంకటమ్మ,శిరీష, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్ పాల్గొన్నారు.

సంతలో ఉచిత భోజనం





నవతెలంగాణ- నవాబ్ పేట

మండల కేంద్రంలోని జేకే ట్రస్ట్ కార్యాలయంలో గత ఎనిమిది వారాలుగా ఉచిత భోజన కార్యక్రమం ఆదివారం కూడా ఆ ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి ఆధ్వర్యంలో కొనసాగింది.నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టూ ముట్టు గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఉచితంగా అన్నదానం చేసి ఆకలితో ఉన్న ప్రజలకు కడుపు నింపారు.ఈ కార్యక్రమంలో పుట్టి మహేష్ కుమార్,జోగు శేషు ,పసుపుల గొల్ల బసప్ప,జోగు చందు, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రోటర్ఫ్ వికెట్ కోర్టు ప్రారంభం

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మినీ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇవ్వడానికి కాల్వ రామిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆస్ట్రోటర్ఫ్ వికెట్‌ను షై వాక్ అసోసియేషన్ అధ్యక్షులు కాల్వ రామిరెడ్డి ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. క్రీడాకారులతో కొచ్ మొయిన్ లగాన్ టీం క్రీడాకారులు,వ్యాయామ శిక్షకులు , క్రీడాకారులు పాల్గొన్నారు

రూరల్ నుంచి అర్బన్ లోకి ..

- నుడాగా వూడగా మారిన వనపర్తి ,నాగర్‌కర్నూల్
- ఇప్పటికే మహబూబ్ నగర్ ,కొడంగల్ అర్బన్ లోకి..
- పేదలపై భారాలు పడే అవకాశం
- మారుమూల గ్రామాల నిర్మాణాలకు అర్బన్ అథారిటీకి లింకు
- ఆందోళనలో రూరల్ ప్రాంతాల ప్రజలు
- అర్బన్ అథారిటీకి కలెక్టర్ చైర్మన్ జెయింట్ కలెక్టర్ వైస్ చైర్మన్

పల్లెలు పట్టణీకరణను సంతరించుకోనున్నాయా.. ఇకనుండి గ్రామీణ ప్రాంతాల భవిష్యత్తు అర్బన్ అథారిటీకి లింకు అవనుందా.. ఇంటి నిర్మాణం కోసం జిల్లా కేంద్రంలోని అర్బన్ అథారిటీ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాల్సిందేనా... అంటే అవుననే సమాధానం వస్తుంది.





నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ కొడంగల్ పట్టణాలు మాత్రమే ఇప్పటివరకు అర్బన్ అథారిటీ పరిధిలో ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కొత్తగా వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాలను సైతం అర్బన్ అథారిటీ లోకి తెస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 172 ను జారీ చేశారు .ఈ జీవో వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మాట ఏమో కానీ పన్నుల భారం వసూళ్ల పర్వం మొదలవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గతంలో నూట పది గ్రామ పంచాయతీలు మూడు మున్సిపాలిటీలతో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదనంగా 153 గ్రామపంచాయతీలను అందులో చేర్చారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు 315 గ్రామపంచాయతీలను అర్బన్ అథారిటీ పరిధిలోకి తెచ్చారు. తిమ్మాజిపేటలో 19, ఉప్పునుంతల 22, లింగాల 18, అమ్రాబాద్ 01, అచ్చంపేట 14, పెంట్లవెల్లి 18, కొల్లాపూర్ 17, కోడేరు 18 పెద్దకొత్తపల్లి 26 వంగూరు 19 చారకొండ 17 వెల్దండ 16 ఉరుకొండ 12 కల్వకుర్తి 18, తెలకపల్లి 22, తాడూరు 22 ,నాగర్‌కర్నూల్ 21, బిజినపల్లి 24 ,అర్బన్ అథారిటీ పరిధిలోకి తెచ్చారు. వనపర్తిలో ఏదుల8, చిన్నంబావి 16 ,వీపనగండ్ల 11, శ్రీరంగాపూర్ ఎనిమిది, పెబ్బేరు 19 ,ఆత్మకూరు 14, కొత్తకోట 20, వనపర్తి 18, పాన్‌గల్ 22, రేవల్లి 7 .గోపాల్‌పేట ఎనిమిది, ఖిలా ఘనపూర్ 20, పెద్దమందడి 13, మదనాపూర్ 16, అమరచింత 13, గ్రామ పంచాయతలను హుడా పరిధిలో చేర్చారు.

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విధివిధానాలు ఎలా ఉన్నా గ్రామాల పరిధిలోకి ఈ విధానం అమలవుతే గ్రామాలలో పన్నుల వసూళ్ల దందా పెరిగిపోతుందని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకోవడానికి నెలల తరబడి తిరగడమే కాక వేలాది రూపాయల ఖర్చవుతుందన్నారు. ఇప్పటివరకు గ్రామాలలో పైసా ఖర్చు లేకుండా నిర్మాణాలు జరిగేవి. ఇకనుండి అలాంటి పరిస్థితి ఉండదు. చిన్న ప్రహరీ కట్టాలన్న అర్బన్ అథర్టీ పరిమిషన్ తీసుకోవాల్సిందే. టౌన్ ప్లానింగ్ అర్బన్ అథారిటీ విధివిధానాలను విస్మరిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జరిమానాలు తప్పవు.అభివృద్ధి జరుగుతుందనే విధంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అథారిటీకి ప్రత్యేక గ్రాంట్ ఇస్తుంది. దీనికి చైర్మన్ గా కలెక్టర్ వైస్ చైర్మన్ గా జాయింట్ కలెక్టర్ ఉంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఈ అథారిటీకి డబ్బులు విడుదల చేస్తారు. విడుదల చేసిన డబ్బులు ఇప్పటికే అభివృద్ధి చెందిన పట్టణాలకు కాకుండా గ్రామాలకు ఖర్చు చేయాలి. అయితే రాజకీయ నాయకుల అండదండలతో పైరవీకారులు బడా నాయకులు గ్రామీణ ప్రాంతాల సమస్యలను మరచి పట్టణాలపై దృష్టి సారిస్తారనే విమర్శలు ఉన్నాయి.

జిల్లా మొత్తం అర్బన్ పరిధిలోకి వస్తుంది

నాగర్ కర్నూల్ జిల్లా మొత్తం అర్బన్ అథారిటీ పరిధిలోకి వస్తుంది. ఇకనుండి దీనిని నూడా అని పిలవచ్చు.నూడాకు చైర్మన్ కలెక్టర్ వైస్ చైర్మన్ జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారు. నిర్మాణాలు ఏవైనా అథారిటీ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఉంటాయి కనుక గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పవచ్చు.

నరేష్ బాబు మున్సిపల్ కమిషనర్ నాగర్ కర్నూల్

మహబూబ్ నగర్ అభివృద్ధి కి సహకరిస్తా : సిఎం

- పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కాలేజ్ లా కళాశాలలకు

క్యాబినెట్ ఆమోదం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి సహకరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాదులో సీఎం స్వగృహంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌తో కలిసి జిల్లా విద్యాసంస్థల పైన చర్చించారు.పాలమూరు విశ్వవిద్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇంజనీరింగ్, లా కళాశాలకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అనుమతి లభించిందన్నారు.నవరత్నాల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే 200 మంది పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా నీట్ ,ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ కోసం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముఖ్యమంత్రిని అభినందించారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- 523లో పట్టాలు పోయిన పేదలకు స్థలమిచ్చిన నిర్మాణానికి డబ్బులు కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని 523 సర్వే నెంబర్లు పట్టాలు కోల్పోయిన ప్రతి పేదవారికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు, సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. ఆదివారం ఆ పార్టీ మహబూబ్‌నగర్ పట్టణ 9వ మహాసభలు ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. మహబూబ్‌నగర్ పట్టణంలో పేదలు పక్క ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 525 సర్వే నెంబర్లు సుమారు 1200 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఇళ్ల స్థలాలు తీసుకొని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి పట్టాలు ఉన్న పేదలందరికీ న్యాయం చేయకుండా ఆరోకోరగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఇంకా ఆర్య శాతానికి పైగా పేదలు పట్టాలు పోయిన వాళ్ళు ఉన్నారని అన్నారు వారందరికీ ఇప్పుడు అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించి ఇవ్వాలన్నారు. దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్‌లో ఉంటున్న ప్రజలకు రహదారి మరమ్మతు చేసి రవాణా మినీ సౌకర్యం బస్సు ఉదయం సాయంత్రం రెండు పూటలైన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు దివిటిపల్లి రైల్వే స్టేషన్ ప్రహరీ గోడకు వాకింగ్ గేటు ఏర్పాటు చేయాలని తెలిపారు.అమరరాజా కంపెనీలో వయస్సు నిమిత్తం లేకుండా స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలన్నారు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పరిపుష్టిగా అమలు చేయాలని కోరారు. ఇప్పటికీ మహిళలకు 500 రూపాయల సిలిండర్ కరెంట్ బిల్లు మహిళలకు 200 యూనిట్ల కరెంట్ బిల్లు ఉచితం మహిళలకు 2500 రూపాయల పెన్షన్ రేషన్ కార్డులు అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ మంచినీటిలో వస్తున్న మురుగును నీటిని శుద్ధిచేసి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా చేయాలని కోరారు పట్టణంలో ఉన్న సంఘటిత సంఘటిత రంగాల కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేసి ఈఎస్ఐ పెన్షన్ గ్రావిటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎర్రకుంట పెద్ద చెరువు ఇతర చెరువుల కింద ఇంట్లో నిర్మించుకున్న వారందరికీ ఇండ్లు తొలగించాలని మార్కులు వేశారన్నారు. వారందరికీ సరైన పరిహారం ఇచ్చిన తర్వాతనే ఇల్లు తొలగింపు చేయాలని డిమాండ్ చేశారు. టీడిగుట్ట తిమ్మసానిపల్లి బోయపల్లి గేట్ల అండర్ గ్రౌండ్ లైన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బొల్లె చంద్రకాంత్ ,వి పద్మ ,జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, జి రాజ్ కుమార్, వర్దంగాలన్న, ఆది విష్ణు ,భాను ప్రసాద్ ,అనురాధ, మంగమ్మ ,వెంకటమ్మ, ఖయ్యూం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నిక మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించండి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముందుకు చేస్తున్న ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రభుత్వ ప్రతిపాదన ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ పిలుపునిచ్చారు.ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలోసీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ పార్లమెంటు రాష్ట్ర శాసనసభకు స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు (జమిలి ఎన్నికలు) జరగాలన్న రామ్నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులను కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిందన్నారు. ఇందులో ఆశ్చర్య పడాల్సిందేమీ లేదన్నారు. ఎందుకంటే మాజీ రాష్ట్రపతి నాయకత్వం వహించిన ఈ కమిటీ హెూం మంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు దారులతో కూడుకొని ఉన్నదని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనేది ఆర్ఎస్ఎస్ బీజేపీ దాని పరివార సంస్థల మానస పుత్రిక అని, ఒకే నాయ కుడి సారధ్యంలో ఉండే ఏకీకృత రాజ్య వ్యవస్థను ఏర్పాటు చేయాలని. అది కోరుకుంటుందన్నారు. ఒకే దేశం ,ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే నాయకుడు అన్న నినాదంకి ఇది కొనసాగింపు మాత్రమేనని. ఇది బీజేపీ ప్రభుత్వం యొక్క పాసిస్టు విధానం, ప్రధాని మోడీ వైఖరి తెలియజేస్తుందని ఆయన వివరించారు. పదేపదే ఎన్నికల వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలిగించడానికి నివారిస్తుందన్నారు. పసలేని వాదనలను బీజేపీ ముందుకు తెచ్చి 2024 పార్లమెంటు ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల కమిషన్‌రుకు పార్లమెంట్ కేటాయించిన సొమ్ము 466 కోట్లు మాత్రమేనని ,ఇది మన బడ్జెట్ కు పెద్ద సమస్య కాదని ఆయన వివరించారు. ఒకే దేశ ఒకే ఎన్నిక ఫెడరల్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని ప్రజాస్వామ్యాన్ని బిజెపి పాసిస్టు విధానాలను తీవ్రంగా ఖండించారు. .రాజ్యాంగంలో ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రభుత్వ ప్రజాప్రతినిదులను ఎన్నుకునే హక్కు పొందుపరచబడిందన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనపై కోవింద్ సిపా ర్సుల వలన ఈ హక్కు ఉల్లంఘన గురవుతుంది. ఇంతేగాక మిగిలిన శాసన సభ కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నిక జరగా లన్న సిఫార్సు పలుమార్లు ఎన్నికలు జరగకుండా చూడడం కోసమే జామీలి ఎన్నికల అన్న వీరి ప్రతి పాదనలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్ర మంలో ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి పద్మ చంద్రకాంత్ ,రాజ్ కుమార్ , కడియాల మోహన్ ,వర్దగాలన్న, విష్ణు ,ఆనందు, శ్యామల సుశీల గొసియా అనసూయ పాల్గొన్నారు

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని నందిగామ గ్రామానికి చెందిన కప్పెర యాదయ్య కూతురు మంగ వివాహానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భారాస యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, రాజు, కావలి సత్తయ్య, బాల చెన్నయ్య, గోపాల్ రెడ్డి, స్వామి, గ్రామస్తులు భారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాంసింగ్ తాండా మట్టి రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-నవాబ్‌పేట

.గత కొన్ని నెలలుగా రాంసింగ్ తాండా ప్రజలు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే కంకర తేలిన రోడ్డు మీద వెళ్తూ తీవ్ర ఇబ్బందుల్లో తమ వాహనాలను తీసుకెళ్ళే వారు. గతంలో ప్రజా ప్రతినిధులకు తమ తాండా వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కొన్ని అనివార్య కారణాల వల్ల ఇంకా మంజూరు కాలేదని ఆ తాండా వాసులు తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే సదుద్దేశంతో మాజీ ఎంపీటీసీ భర్త, కాంగ్రెస్ నాయకులు అంబదాస్ నాయక్ తన సొంత డబ్బులతో రెండు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డుపై మొరం వేయించారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు.తమ తాండా వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తాండా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా మార్చండి

- బాలానగర్ ను మునిసిపాలిటీ చేయండి
- సీఎం రేవంత్ ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ -జడ్చర్ల /బాలానగర్/ రాజాపూర్

జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీఎం ను కలిసిన అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు. బాలానగర్ ను మున్సిపాలిటీ గా మార్చాలని కూడా కోరారు. సీఎం ను కలిసిన అనిరుధ్ ముఖ్యంగా జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు.ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయంగా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ ను మునిసిపాలిటీ గా మార్చాలని కూడా సీఎం ను అనిరుధ్ రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్ తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతం లోని బాలానగర్, నందారం, గండిడ్, పెద్దాయపల్లి, గౌతాపుర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.





జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కోఆర్డినేటర్లు హర్షం

నవతెలంగాణ- జడ్చర్ల



హర్షం వ్యక్తం చేసిన జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కోఆర్డినేటర్లు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని సీఎం భవన్ యందు జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో ఆర్డినేటర్లు వడ్యావత్ రమేష్ నాయక్, బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన జడ్చర్ల నియోజక వర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అనే కోరికను గ్రహించి నేడు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చండన్నారు. బాలానగర్ ను మున్సిపాలిటీ చేయండి.ఈ ప్రాంతంలోని బాలానగర్, నందారం, గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. జడ్చర్ల నియోజక వర్గాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన పెట్టడం అందుకు సీఎం సానుకూలంగా స్పందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో ఆర్డినేటర్లు వడ్యావత్ రమేష్ నాయక్,బూరుగుపల్లి కృష్ణ యాదవ్,నాయకులు భీమ్ రాజ్,మహేష్,శివ శంకర్ తదితరులు ఉన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10 ,11 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మూడో మహాసభలను విజయవంతం విజయవంతం చేయాలంటూ ఆదివారం బొల్లారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొర్లకుంట గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, అభిమానులు జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణయ్య, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మండల కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, బాలగౌడ్, బొల్లారం గ్రామ నాయకులు వెంకటస్వామి, తిరుపతయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సోదరుడిని కలిసిన రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ -వీపనగండ్ల



రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య యాదవ్ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుమల కృష్ణారెడ్డిని ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీపనగండ్ల మండలంలో నెలకొన్న సమస్యల గురించి వివరించారు. మండల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిచాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు



ఎంబీసీ చైర్మన్ జైపాల్‌ని సన్మానిస్తున్న వడ్డేర సంఘం నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

మండల వడ్డేర సంఘం నాయకులు ఆదివారం ఎంబీసీ చైర్మన్ వడ్డె జైపాల్‌ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే సీట్లు పెరిగే అవకాశం ఉందని మీరు కూడా పార్టీలకతీతంగా ఒకే తాటిపైకి వచ్చి అందరు ఏకమై మన కులానికి ఎమ్మెల్యే సీట్లు సాదించుకోవాలని సూచించారు. సంచార జాతులు కూడా అన్నిరంగాల్లో ఎదగాలన్నారు. సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.400 కోట్లు విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి వడ్డె ఈశ్వర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండల వెంకటస్వామి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు భూమయ్య , కార్యనిర్వాహక అధ్యక్షుడు వడ్డె రమేష్, ప్రధాన కార్యదర్శి కిష్టగిరి వెంకటయ్య, ముఖ్యనాయకులు శ్రీశైలం, బలరాం, రమణ ,బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఆత్మకూరులో అభిమానుల మధ్య కేక్ కట్‌చేస్తున్న సీతాదయాకర్‌రెడ్డి

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూర్, అమరచింత మండల కేంద్రాల్లో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో భాణా సంచా కాల్చి, కేక్ కట్ చేయించిన స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాలకృష్ణారెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసులు, గాలిపంపు శ్రీనివాసులు, వెంకటేష్, రవి, చిన్న నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

అమర చింత పట్టణంలో సీతమ్మ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, సీతమ్మ కుమారుడు సిద్ధార్థరెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో కేక్ కట్‌చేస్తున్న సీతమ్మ..

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన మాలలు



సంపత్‌రావుపల్లిలో ఆత్మగౌరవ సభకు తరలుతున్న మాలలు

వీపనగండ్ల- నవతెలంగాణ

నాగర్‌కర్నూల్‌లో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడు సంపత్‌రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామేశ్వరరావు ఆధ్వర్యంలో వీపనగండ్ల మండలంలోని పుల్గర్‌చర్ల తదితర గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో మాలలు భారీగా తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో పుల్గర్‌చర్ల గ్రామ నాయకులు విజయ్ , సంపత్ రావుపల్లి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సంఘం గ్రామ అధ్యక్షుడు నాగముని తదితరులు ఉన్నారు.

భవిష్యత్ సోషలిజానిదే..

- ఆర్థిక సంక్షోభం దిశగా దేశం
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్
- ఘనంగా పార్టీ పట్టణ మహాసభలు



పట్టణ మహాసభల్లో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

భవిష్యత్ అంతా సోషలిజానిదే ఉండబోతుందని సీపీ ఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ పేర్కొన్నారు. సీపీఎం వనపర్తి పట్టణ పదో మహాసభలు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా సీపీఎం ఎర్ర జెండాను సీపీఎం పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య ఎగురవేశారు. ఈ మహాసభలకు పరమేశ్వర చారి, ఉమా అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. అమరులు సీతారాం ఏచూరి, ఎస్.ఎస్.లక్ష్మీదేవమ్మ, డి.రాము, గొర్ల రామస్వామి తదితరులకు మహాసభ మొదట సంతాపం తెలియ జేస్తూ మౌనం పాటించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి జబ్బార్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. భవిష్యత్ సోషలిజానిదే అన్నారు. పెట్టుబడిదారీ సమాజం 2008 నుండి ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుందన్నారు. నిరుద్యోగం, దారిద్రం,పేదరికం, అధిక ధరలు, నిజ వేతనాలు పడిపోవ డం, అధిక ధరలతో సరుకులు కొనలేకపోవడం, ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఉండటం వల్ల ప్రజలు ప్రపంచ మంతా తీవ్ర ప్రతిఘటన చేస్తున్నారని, ఎర్రజెండా వైపు చూస్తున్నారన్నారు. సోషలిస్టు దేశాలైన చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, లావోస్ దేశాలు స్థిరమైన ఆర్థిక అభివృద్ధితో ముందుకు పోతున్నాయని గుర్తు చేశారు. చైనా ప్రపంచ వ్యాపారంలో మొదటి స్థానంలో ఉందని, పెట్టుబడిదారు దేశాలన్నింటి చైనా వస్తువులు తక్కువ రేటుకు అమ్ముతున్నారని వివరించారు. లాటిన్ అమెరికా దేశాల్లో ఎర్రజెండా రెపరెపలాడుతున్నదని, ఇటీవల శ్రీలంకలో దేశ అధ్యక్షుడిగా మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు ఉన్నా మార్క్సిస్టులు ఒకేసారి దేశానికి దిశ నాయకే అధ్యక్షుడయ్యారన్నారు. ప్రపంచంలో 230 దేశాలు ఉంటే అన్ని దేశాల్లోనూ ఎర్రజెండా కార్మికులు, కష్టజీవుల వైపు ఉండి పోరాడుతుందని వివరించారు. భారతదేశంలో మతోన్మాదం పెరిగిపో తుందని లౌకిక రాజ్యాంగాన్ని కాపా డుకోవాలని వివరించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఆ నివేదికపై 15 మంది చర్చలు జరిపి అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా నాయకులు

అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ దోపిడీ రాజ్యం ఉన్నంత వరకు ఎర్రజెండా అజేయమైనదని, దోపిడీ చేసే వర్గాలకు వ్యతిరేకంగా దోపిడీకి గురవుతున్న వర్గాలు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటారని వివరించారు. భారతదేశంలో బీజేపీ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ఓట్లకోసం రాజకీయాలు చేస్తుందని, కార్పొరేట్లకు కోటీశ్వరులకు అనుకూలంగా విధానాలు అనుసరిస్తున్నదన్నారు. కార్మిక వ్యతి రేక నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, పోరాటాలు చేసి రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను రైతు సంఘాల ఆధ్వర్యంలో తిప్పికొట్టామని వివరించారు. బీజేపీ 400 సీట్లు సాధిస్తామని గొప్పలు చెప్పి చతికిలబడిందన్నారు. ఎన్డీఏ భాగస్వామి పక్షాలు లేకపోతే అధికారం ఉండేది కాదని వివరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వస్తే కార్మికులకు, ప్రజలకు మేలు జరుగుతుందని ఓట్లు వేసి గెలిపిస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా అన్ని పథకాలు అతి తక్కువ మందికి అమలు చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షలు పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.లక్ష్మి ప్రసంగించారు.

పట్టణ కమిటీ ఎన్నిక



మహాసభలో నూతన పట్టణ కమిటీ కార్యదర్శిగా పరమేశ్వర చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ సభ్యులుగా డి. కురుమయ్య, గంధం మదన్, కృష్ణయ్య, జి.బాలస్వామి, జ్యోతి, ఏ.రమేష్, జి.గట్టయ్య, ఎల్.బీసన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో వనపర్తి పట్టణ పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి

- వచ్చే నెల 5, 6 తేదీల్లో 48 గంటల రిలే నిరాహార దీక్షలు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



నవతెలంగాణ- వనపర్తి

మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు పిలుపు అన్నారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం అక్టోబర్ 27 ఆదివారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు మాట్లాడుతూ దీపావళి పండుగ ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నాలుగు నెలల నుండి జీతాలు బకాయిలు ఉన్నాయని. పండుగకు కూడా జీతాలు రాకపోతే వారు ఎలా పండుగలు చేసుకోవాలని ప్రశ్నించారు. ఇచ్చే జీతాలు తక్కువ అని పైగా నెలల తరబడి జీతాలు బకాయి ఉండడంతో కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జీతాలు చెల్లించాలని. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని. బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రతకు పచ్చదనానికి నిలయంగా నిలుపుతున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోవడం దారుణమని. కార్మికుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులపై పని భారం తగ్గించాలని వేధింపులు ఆపాలని. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు వారి కుటుంబంలో ఉద్యోగం ఇచ్చి 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.. జీవో నెంబర్ 51 సవరించాలని. వారంతపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలని. పీఎఫ్ ఇఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 5,6 హైదరాబాద్ ఇందిరాపార్క్ తేదీల్లో జరుగు 48 గంటల రిలే దీక్షలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప శీను దాసు వెంకటేష్ లక్ష్మన్న రాజు సుగ్రీవుడు వెంకటయ్య శ్రీను నాగన్న తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు పట్టణ పరిధిలోని సర్వే నెంబర్లు 392 & 405లోని భూమికి సంబంధించిన బహిరంగ హెచ్చరిక

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మా క్లయింట్స్ అయిన **శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు తండ్రి సీతారాములు, శ్రీ ఎస్. రమేష్ బాబు తండ్రి సీతారాములు, శ్రీ ఎస్. రమేష్ బాబు తండ్రి కృష్ణయ్య గార్ల** తరపున తెలియపరుచునది ఏమనగా, మా క్లయింట్స్ వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని సర్వే నెంబర్లు **392 & 405లలోని భూమికి సర్వ హక్కుదారులు.** ఇట్టి భూమి మా క్లయింట్స్ యొక్క తాతగారైన శ్రీ నంబి రామలక్ష్మయ్య గారికి ఇనాంగా వచ్చి ఆయన జీవిత కాలంలో ఇట్టి భూమిని సంపూర్ణంగా అనుభవించానాడు. అతని తదనతరం **1975లో ల్యాండ్ రీఫామ్స్ ట్రిబ్యునల్ / కోర్ట్ ఫైల్ నెం. C.C. No. 593/Wpt/75 and C.C.591/Wpt/75** ద్వారా సర్వే నెం. 392 & 405లలో గల భూములు **శ్రీ నంబి రామలక్ష్మయ్య గారి కుమారులైన నంబి కృష్ణయ్య మరియు నంబి సీతారాముల గార్ల** భూములుగా గుర్తిస్తూ తేది 28-06-1976 నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి ఉత్తర్వులపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నట్లయితే వారు సెక్షన్ 20 ఆఫ్ ల్యాండ్ రీఫామ్స్ చట్టం ప్రకారం 30 రోజులలోగా అప్పీల్ వేసి అట్టి ఉత్తర్వులను అప్పీల్ ద్వారా చాలెంజ్ చేసి ఉండాలి. కానీ ఇట్టి భూములు సంపూర్ణంగా మా క్లయింట్స్‌కి చెందినటువంటివి కావునా **ఇట్టి భూములపై గవర్నమెంట్ / ప్రైవేట్ వ్యక్తులు / గుడి / దేవాదాయ శాఖ గాని ఎలాంటి అప్పీల్ గాని, రివిజన్ గానీ వేయలేదు. ఐదు దశాబ్దాల తరువాత ఇట్టి ఉత్తర్వులను రద్దు చేసే అధికారం సివిల్ కోర్ట్ / ఉన్నతన్యాయ స్థానం / సర్వోన్నత న్యాయ స్థానాలకు కూడా లేదు. అందువలన ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబ్యునల్ / కోర్ట్ తేది 28-06-1976 నాడు C.C. No. 593/Wpt/75 and C.C.591/Wpt/75 ఫైల్స్ ద్వారా ఇచ్చిన ఉత్తర్వులు అంతిమం.**

అంతేగాక పెబ్బేరుకు పీజేపీ కెనాల్ వచ్చినప్పుడే 392 సర్వే నెంబర్ గల భూమిలో 2 గుంటల భూమిని ప్రభుత్వం సేకరించినపుడు నష్టపరిహారాన్ని వేణుగోపాల స్వామి గుడికి (ఎండోమెంట్)కి ఇవ్వాల లేదా నంబి కృష్ణయ్య గారికి ఇవ్వాలా అనే వివాదం తలెత్తినది. అందుకు గాను భూసేకరణ అధికారి గారు ఈ కేసును సివిల్ కోర్ట్‌కు సెక్షన్ 30 భూసేకరణ చట్టం కింద పరిష్కారానికై పంపడం జరిగింది. ఇట్టి కేసు **గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ వనపర్తి కోర్ట్ నందు O.P.No. 33/2002** గా సమోదుకాబడి సమగ్రంగా విచారణ చేయబడిన తరువాత, గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ వనపర్తి **కోర్ట్ వారు అట్టి నష్టపరిహార డబ్బును శ్రీ నంబి కృష్ణయ్య గారికే ఇవ్వాలని తేదీ 11-03-2003 నాడు తీర్పు ఇచ్చినారు.** ఆ తీర్పు ప్రకారమే శ్రీ నంబి కృష్ణయ్య గారే నష్టపరిహార డబ్బులు తీసుకున్నారు. ఇట్టి ఉత్తర్వుల పై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నట్లయితే వారు భూసేకరణ చట్టం ప్రకారం అప్పీల్ / రివిజన్ వేసి అట్టి ఉత్తర్వులను ఛాలెంజ్ చేసి ఉండాలి. కానీ, ఇట్టి భూములు సంపూర్ణంగా మా క్లయింట్స్‌కి చెందినటువంటివి కావునా ఇట్టి భూములపై గవర్నమెంట్ / ప్రైవేటు వ్యక్తులు / గుడి / దేవాదాయ శాఖ గాని ఎలాంటి అప్పీల్ గానీ, రివిజన్ గానీ వేయలేదు. **దశాబ్దాల తరువాత ఇట్టి ఉత్తర్వులను రద్దు చేసే అధికారం ఎవరికీ లేదు. అందువలన గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వనపర్తి కోర్టు వారు తేది : 11-03-2023 నాడు O.P.No.33/2022లో ఇచ్చిన తీర్పు అంతిమం మరియు శిరోధార్యము**

ఇట్టి భూమిపై శ్రీ నంబి కృష్ణయ్య కీ॥శే. నంబి సీతారాముల గారి కుమరులు అయిన శ్రీ వెంకటేశ్వర్లు శ్రీ రమేష్ బాబులు ఇనామ్ రద్దు చట్టం ప్రకారము దరఖాస్తు చేసుకొనగా **ఫైల్ నెంబర్ B/1633/2005** లో అప్పటి వనపర్తి **RDO (ఇనాం ట్రిబ్యునల్/కోర్టు)** గారి వద్ద విచారణ జరిగినది. **ఇట్టి సర్వే నెంబర్లు 392 & 405 భూమి అన్ని రెవెన్యూ రికార్డ్ లలో మాఫీ ఇనాం గా మరియు నంబి రామలక్ష్మయ్య గారు ఇనాం దారుగా నమోదు కాబడినది. రెవెన్యూ రికార్డులలో నంబి రామలక్ష్మయ్య గారి పేరును పూజారి నంబి రామలక్ష్మయ్య అని రాయడం జరిగింది. నిజానికి ఆనాటి కాలంలో వృత్తిని ముందు పేర్కొంటూ పేర్లు రాయడం ఆనాటి పట్వారులకు అలవాటుగా ఉండేది. దీన్ని ఆసరగా తీసుకొని ఇట్టి కేసులో వేణుగోపాల స్వామి గుడి/ఎండోమెంట్ వారు స్వార్థ రాజకీయ శక్తుల ప్రేరేపణతో సర్వే నెంబరు 392 లో గల ఎ. 15-18 గుంటల భూమికి మాత్రమే ORC క్లెయిమ్ చేయడం జరిగింది మరియు సర్వే నెంబరు 405 కు సంబందించి ఎలాంటి క్లెయిమ్ చేయలేదు. ఇట్టి కేసులో అప్పటి వనపర్తి గౌరవ RDO (ఇనాం ట్రిబ్యూనల్/కోర్టు) గారు పై పేర్కొన్న ల్యాండ్ రిఫార్మ్ ట్రిబ్యునల్/కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి వనపర్తి కోర్టు వారి ఉత్తర్వులు, సేత్వారు ఇతర ప్రామాణిక రెవెన్యూ రికార్డ్‌లను పరిగణంలోనికి తీసుకొన చట్ట పరిధిలో తేది : 28-03-2007 నాడు ఫైల్ నెంబర్ B/1633/2005 ద్వారా మా క్లయింట్స్‌కు సర్వే నెంబరు 392లో గల ఎ.15-18 గుంటలు & సర్వే నెంబరు 405లో గల ఎ. 15-01 గుంటలు భూమికి ORC ఇవ్వడం జరిగింది. తదుపరి పెబ్బేరు MRO గారు ఇట్టి ORC ని అమలు చేస్తూ మా క్లయింట్స్‌కు పట్టాదార్ పాసుబుక్స్, టైటిల్ డీడ్స్ ఇవ్వడం జరిగింది తదనంతరం గుడి/ఎండోమెంట్ వారు 2007లో కేవలం 392 సర్వే నెంబర్ మీద మాత్రమే అ భూమి తమకు చెందినదిగా అప్పీల్ చేసుకున్నారు. అట్టి అప్పీల్ ను కూలంకషంగా పరిశీలించిన ఇనాం అప్పీలేట్ ట్రిబ్యునల్ చివరకు 2019 లో ఇట్టి అప్పీల్‌ను కొట్టివేస్తూ ఇంతకుముందు అనగా 2007లో మా క్లైంట్స్‌కు ఇచ్చిన ORC సరైనది అని తీర్పు ఇచ్చింది.** ఇట్టి భూమిపై మా క్లైంట్స్ సర్వ హక్కులు కలిగి ప్రభుత్వ రైతు బంధు పొందుతున్నారు.. ఇట్టి విలువైన భూమిని 2023లో భూసేకరణ చట్టం ప్రకారం కొనుగోలు చేయుటకు మునిసిపాలిటీ/ప్రభుత్వం వద్ద డబ్బు లేనందువల్ల ఆ నాటి జిల్లా కలెక్టర్ మరియు ఇతర పెద్దల హామీ వల్ల పెబ్బేరు పట్టణానికి నిస్వార్థంగా విద్యా మరియు వైద్యసేవలు అందించిన **స్వర్గీయ నంబి కృష్ణయ్య గారు** మరియు **మా క్లైంట్స్** పెద్దమనస్సుతో తమ విలువైన (గజం 25,000/-) ఎ. 12-28 గుంటల భూమిని ప్రభుత్వ పరంగా రిజిష్టర్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యామ్నాయ భూమిని ఇవ్వలేక పోయినందువల్ల **గౌరవ హైకోర్టు వారు** సమగ్రంగా విచారించి మా క్లైంట్స్ చేసిన గిఫ్ట్ డీడ్‌లను రద్దు చేయడం జరిగింది. అ తరువాత కూడ రాజకీయ నేతల వత్తిళ్ళకు లొంగి మా క్లైంట్స్‌లకు సంబందించిన భూమిలో అక్రమంగా సంత నడపడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడంతో మా క్లైంట్స్ **రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, వనపర్తి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, RDO వనపర్తి, పెబ్బేరు తహసీల్దార్, పెబ్బేరు మునిసిపల్ కమీషనర్ మరియు గౌరవ ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి (వనపర్తి, నియోజక వర్గ శాసనసభ్యులు) గార్లపై W.P. నెం 27691 ఆఫ్ 2024 ద్వారా గౌరవ హైకోర్టు లో రిట్ దాఖలు చేసి ఉండిరి.** ఈ రిట్ పై జరిగిన విచారణలో చట్టాల గురించి వాస్తవ పరిస్థితుల గురించి అవగాహన ఉన్న ఉన్నత అధికారులు ప్రభుత్వం తరపున వారు ఈ సంత స్థల విషయంలో తమకెవరికీ ఎలాంటి హక్కులు లేవని, పట్టాదారుల పొజిషన్‌కు ఆటంకాలు కలిగించబోమని, తామేవరమూ ఈ భూమి విషయంలో కలుగజేసుకోమని **లిఖితపూర్వకంగా హైకోర్టుకు తెలియజేశారు.** అందువల్ల ఈ లిఖితపూర్వక హామీని **హైకోర్టు పరిగణలోకి తీసుకొని తేదీ 04-10-2024 నాడు అప్పీల్ చేయుటకు కూడా వీలులేని అంతిమ తీర్పు వెలువరించింది.** కానీ ఇప్పటికి స్వార్థ రాజకీయ శక్తులు మా క్లయింట్స్‌కు సంబంధించిన భూమిని గౌరవ హైకోర్ట్ తీర్పులను కూడా పక్రీకిరిస్తూ మా క్లయింట్స్‌కు సంబంధించిన భూమిని గుడి / దేవాదాయ భూమిగా తప్పుడు ప్రచారం చేస్తూ వివాదాలు సృష్టిస్తున్నారు. ఒకవేళ బయట ప్రచారంలో ఉన్నట్లు అది ఎండోమెంట్ భూమే అయితే, ఎండోమెంట్ రిజిస్టర్‌లో అట్టి భూమి నమోదు అయి ఉండాలి, అలా నమోదు కాని భూమి గురించి అది ముమ్మాటికీ ఎండోమెంట్ (దేవస్థానం) భూమి అని మాట్లాడటం **కోర్టు దిక్కరణ** కిందకు వస్తుంది అని తెలియజేస్తున్నాము. **అసలు పెబ్బేరులోనే ఎండోమెంట్ పేరు మీద భూమే లేదు అని చాలా స్పష్టంగా ఎండోమెంట్ రిజిస్టర్ 43 చూసిన ఎవరికైనా అర్థం అవుతుంది, ఆ ఎండోమెంట్ రిజిస్టర్ అన్ని ప్రభుత్వ మండల & రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో అందుబాటులో ఉంది. ఒకవేళ నమోదు అయి అంటే కూడా, ఎండోమెంట్ యాక్ట్‌లోని సెక్షన్ 75-80 ప్రకారం అట్టి భూమిని కౌలు /అమ్మకం/దానం/ అన్యాక్రాంతం చేసే వీలు లేదు. ఇట్టి చట్టాలపై సరిఐన అవగాహన లేకుండానే మా క్లయింట్స్‌కు సంబంధించిన భూమిపై కోర్ట్ తీర్పులను పక్రీకరిస్తూ కోర్టు ధిక్కారణ ప్రకటనలు చేయుచున్నారు.** ప్రస్తుతం ఇట్టి భూమిలో మా మొదటి క్లయింట్ తన అవసరాల నిమిత్తం ఎ. 1-06 గుంటల భూమిని ఇతరులకు అమ్మడం జరిగింది. **ప్రస్తుతం మా క్లయింట్స్‌కు సర్వే నెంబరు 392లో గల ఎ. 15-16 గుంటలు & సర్వే నెంబరు 405లో గల ఎ. 13-35 గుంటల భూమి పై సర్వ హక్కులు కలిగి కలిగి వారి యొక్క అవసరాల కొరకు శ్రీ ఎస్. నీలం గౌడ్ తండ్రి నారాయణ గౌడ్, ఆర్/ఒతాటి పాముల గ్రామం గారికి అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ద్వారా భూ విక్రయ ఒప్పందం చేసుకోవడం జరిగింది.** కాబట్టి ఇట్టి సర్వహక్కులు కలిగిన మా క్లయింట్స్ సంబంధించిన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని సర్వే నెంబర్లు 392 & 405లలోని భూమిపై ఎవరైనా తప్పుడు ప్రకటనలు చేసిన మరియు వారి భూమిలో ఎవరైనా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించిన వారిపై మా క్లయింట్స్ చట్టరీత్యా చర్యలు తీసుకొనగలరని హెచ్చరించనైనది.

ఇట్లు: **పి. శ్రీరాంరావు, పి. మన్మోహన్ రావు,** డి. అశోక్ రావు, పి. వనజా దేవి, టి. శిరీష్ చంద్ర ప్రసాద్, ఎన్. రమేష్, పి.రఘు వంశీ, ఎ. భరత్ కుమార్ మరియు ఎం. రాహుల్, న్యాయవాదులు, వనపర్తి

అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్‌పై దుష్ప్రచారాలు : ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని నందీ హిల్స్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు 9 నెలలు అధికారంలో లేనందువలన కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ నాయకులు చేయనటువంటి అభివృద్ధి జిల్లా ప్రజలందరికీ తెలుసునని 2014లో బీఆర్ఎస్ అధికారంలో వచ్చినప్పుడు 69700 కోట్ల అప్పుతో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌కు చూపిందని అదే బీఆర్ఎస్ 2024 కు కాంగ్రెస్ పార్టీకి 7 లక్షల 12 కోట్ల అప్పుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 28 రోజులలో 1800 కోట్లు రుణమాఫీ చేసిందని ఇంకా కొద్ది మందికి మాత్రమే రుణమాఫీ చేయవలసి ఉందని అది కూడా తొందరలోనే పూర్తి చేస్తామని ఆయన అన్నారు. 2 లక్షలకు పైన ఉన్న వారికి ఈ రాష్ట్ర ప్రభుత్వం తొందరలోనే వారికి కూడా అందే విధంగా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు గత బీఆర్ ఎస్ ప్రభుత్వం



అప్పుల చిట్టాతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిందని. గత పాలకులు 25 600 కోట్లు ఖర్చు పెట్టి పాలమూరు రంగారెడ్డి పనిచేశారని దాంట్లో ఒక ఎకరాకైనా నీరు మళ్లించారని ఆయన ప్రశ్నించారు. ఒక స్విచ్ ఆన్ చేస్తే చాలు నీరు మొత్తం మేము ప్రతిపాదించిన ప్రాజెక్టులలో చేరుతుందని ప్రగల్బాలు పలుకుతున్నారని వాటి వెనుక ఎన్నెన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయో వారికి తెలిసి కూడా ఈ విధంగా మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని వారన్నారు. గత మంత్రి అధికారంలో ఉండి ఎన్నో మోసాలకు పాల్పడ్డాడని దీనిపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని దీనిపై చర్చించడానికి ఎక్కడికైనా రావడానికి నేను సిద్ధంగా ఉన్నానని మీరు కూడా ధైర్యం ఉంటే రావాలని ఆయన సవాల్ విసిరారు. పెబ్బేర్ అవతల కృష్ణ కాల్వకు దగ్గర ఆయన భూమిని గద్వాల సర్వే లేదా వనపర్తి సర్వే ద్వారా సర్వే చేపించి దాంట్లో ఎంత అవినీతి ఉందో గుర్తించుకుందామని ఆయన అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు అయిన మంజూరు చేశారా అని ఆయన ప్రశ్నించారు. సివిల్ సప్లైలో అనేక అవకతవకలు ఉన్నాయని ప్రతి దాంట్లో ఎన్నో అవకతవగలతో పాలన కొనసాగించాలని ఇలాంటివారు రైతు భరోసా సభ పెట్టడం విడ్డూరంగా ఉందని ఈ సభకు ఎవరు కూడా రారని రైతులపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లో కూడా ఎంతో మోసం జరిగిందని ద్వారా కొంతమందికి కేటాయించి మిగతావి కౌన్సిల్ ఆమోదం ద్వారా వాళ్లకి ఇష్టం వచ్చిన వారికి అమ్ముకున్నారన్నారు. అదే విధంగా చిట్యాల రోడ్డు లోగల వ్యవసాయ శాఖ మార్కెట్‌కు వేరే నిధులు మళ్లించి 20 కోట్ల అప్పు చూపించారన్నారు. ఇలా మాయ మాటలు చెబుతూ రైతులను మోసం చేయలేరని మీరు జరిపించే ఈ సభకు రైతులు ఎవరు కూడా రారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకీ ప్రభుత్వ నిర్ణయం : ఎమ్మెల్యే

• కోట్ల రూపాయలతో ఉమామహేశ్వరం అభివృద్ధి



నవతలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జిల్లా ప్రజలందరూ సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటులో కీలక ఘట్టం మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా 20 మండలాల్లో 18 మండలాలకు సంబంధించి 319 గ్రామాలను నాగర్‌కర్నూల్ అర్బన్ గవర్నమెంట్ అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కొన్ని ఏజెన్సీ గ్రామపంచాయతీలను కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు వెల్లడించారు. అచ్చంపేట మండలంలో 14 గ్రామపంచాయతీలు, వంగూరు మండలంలో 19, చారకొండలో 7, బల్మూరులో 17, లింగాలలో ఉప్పునుంతలలో 23 గ్రామపంచాయతీలు కూడా మొత్తం 319 గ్రామాలను నాగర్‌కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండలంలోని ప్రసిద్ధిగాంచిన ఉమామహేశ్వరం క్షేత్రాన్ని అన్ని విధాల అధునాతన అభివృద్ధి చేసునున్నట్లు తెలిపారు. నూతన కళ్యాణ మండపం రూ.50లక్షలు, పంచలింగాల అభివృద్ధికి రూ.50లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రంగాపూర్ నుంచి ఉమామహేశ్వర వరకు రూ.15కోట్లతో డబుల్ రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. టూరిజం శాఖ అభివృద్ధితో పర్యాటకుల వసతి సౌకర్యాలు కల్పించడానికి మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రూప్‌కార్ రూ.10కోట్ల ప్రతిపాదన ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు వెల్లడించారు. జనవరి చివరి నాటికి ఈ అభివృద్ధి పనులు చేయడానికి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎక్కడి నుంచి అయినా ఉమామహేశ్వరం దర్శనం కోసం ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. నిత్యం 1500 మంది అన్నదానం చేసే విధంగా అదేవిధంగా రాత్రి బస చేసే పర్యాటకు భక్తులకు భోజన ఏర్పాట్లకు కృషి చేస్తామన్నారు. ఉమామహేశ్వరం అభివృద్ధికి దాతలు సహకరించాలని, వారి పేర్లను నోటీసు బోర్డు పైన పెట్టడం జరుగుతుందన్నారు. ఉమామహేశ్వరం దేవస్థానం నూతన కమిటీ పాలకవర్గం భక్తుల సౌకర్యాలు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా ఏర్పడిన దేవాలయమని ఎలాంటి డిస్మెంటల్ చేయకుండా ప్రజలకు, భక్తులకు, పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి చేయనున్నారు. నవంబర్ 3 నుంచి 12 వరకు నేత్రాలయం వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నియోజకవర్గాల్లోని ప్రజలందరూ చేసుకోవాలన్నారు. కంటిలో ఎలాంటి సమస్య ఉన్న వారిని మద్రాస్ తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి తిరిగి ఇంటికి పంపించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరం దేవస్థాన కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, అంతటి మల్లేష్, తదితరులు ఉన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం..

• నిబంధనలు పాటించని వాహన చోదకులు.



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గాని డొక్కాడని ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేదలు, కార్మికులు, కర్షకులు పూట గడవడం కోసం ప్రమాదమని తెలిసిన ఎంతోమంది ప్రజలు ప్రైవేట్ వాహనాలు పరిమితికి మించి ప్రయాణం సాగిస్తున్నారని దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందో అన్న భయం ఉన్నప్పటికీ చేసేదేమీ లేక పొట్టకూలి కోసం వెళ్లక తప్పడం లేదని పలువురు కూలీలు వాపోతున్నారు. పోలీసులు, ట్రాఫిక్ శాఖ నిబంధనలు పాటించాలని.. పరిమితికి మించి ప్రైవేట్ వాహనాల ప్రయాణం సాగించకూడదని పలుమార్లు అవగాహన సదస్సులు, వాహనాలకు చలానాలు విధిస్తున్నప్పటికీ 'యధా రాజా.. తథా ప్రభు..' అన్నచందంగా వాహన చోదకులు, ప్రయాణికులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ప్రమాదం తెలిసిన ప్రయాణం మాత్రం తప్పడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ తమ గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేక కూలీ డబ్బుల కోసం పొట్ట చేత పట్టుకొని ప్రైవేటు వాహనాల్లో ప్రాణాలు పణంగా పెట్టి ఇతర ప్రాంతాలకు కూలీ కోసం వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని పలువురు వాపోయారు. రెక్కాడితే గాని డొక్కాడని తమకు కూలీ పనులు చేస్తేనే తమ జీవనం కొనసాగుతుందని.. లేకుంటే కుటుంబమంతా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. జానెడు పొట్ట కోసం ఆటులలో ప్రయాణం ప్రమాదం తెలిసిన ప్రయాణించక తప్పడం లేదని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

'పేదలకు సేవ చేయడమే అనిల్ రెడ్డి లక్ష్యం'



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది పేద ప్రజలను తన వంతు సహాయ సహకారాలు అందించి సేవలు అందిస్తున్న పేదల ఆపద్బాంధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అమపల్లి తండాకి చెందిన రామవత్ దేవిలి(55) అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు, మాజీ ఉప్ప సర్పంచ్ కృష్ణా రెడ్డి వారి కుటుంబ సభ్యులకు కలిసి సంతాపం తెలిపి రూ.2వేలు, దేశీయ నాయక్ వెయ్యి రూపాయలు మొత్తం రూ.8వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ ఉప్ప సర్పంచ్ చంద్రయ్య, మేఘావత్ దేవిలాల్, భాస్కర్, పుణ్య, లింగమయ్య, రాములు, చిన్న వేంకటయ్య, హరి కిషన్, రమేష్, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను పెళ్లి ఆహ్వానించిన మర్రి దంపతులు



నాగర్‌కర్నూల్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులను నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దంపతులు వారి స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నవంబర్ 17న జరగబోయే తమ కుమారుని పెండ్లికి రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని అన్ని నియోజక వర్గాల గ్రామాలలో బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల ఆలోచన విధానాలను అడిగి కనుక్కున్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాజ్, సభ్యులు శ్రీనివాస్ తదితరులు ఆదివారం ఐఎన్‌టీయూసీ 327 యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి యూనియన్ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ అనుబంధ సంఘం అయినటువంటి ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా 24గంటల కరెంటు అందిస్తున్నామని చెప్పారు. విద్యుత్ ఉద్యోగుల కృషి వల్లే ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా నిరంతర విద్యుత్ అందించడం అభినందనీమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాసులు, శ్రీధర్ చారి, కొమ్ము కృష్ణ, రాఘవేందర్, కేశవులు నాయకులు పాల్గొన్నారు.

పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ- వంగూరు

పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా దగ్గర సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటాలను ఉద్రిక్తం చేయాలన్నారు. దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా పోరాడుతుందని పేదల అభివృద్ధి కోసం నిరంతరం పని చేసేది సీపీఐ(ఎం) ఎర్రజెండానే అన్నారు. పెట్టుబడుదారి వ్యవస్థ సమాజానికి పరిష్కారం కాదని దోపిడీ లేని సమాజం రావాలన్నా, సమ సమాజం రావాలన్నా అది ఎర్రజెండా ద్వారానే సాధ్యమైతుందన్నారు. కష్టజీవుల కోసం, రైతు కూలీల కోసం పనిచేసే ఎర్ర జెండాను ఆదరించాలన్నారు. ఎర్రజెండా ద్వారానే గ్రామాల అభివృద్ధి చెందాయని పేదలందరూ సీపీఐ(ఎం)నీ ఆదరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటివరకు రైతు రుణమాఫీ సగం మందికి అవటంతో రైతులు అసంపూర్తిగా ఉన్నారన్నారు. రైతు భరోసా లేదు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు, ఉచిత విద్యుత్ సగం మందికే, కౌలు రైతుల సంగతి ఊసే లేదని, నిన్న మొన్న అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, కల్వకుర్తి కార్యదర్శి ఆంజనేయులు, ఏపీ.మల్లయ్య, మండల కార్యదర్శి బాలస్వామి, శివ రాములు, మాజీ సర్పంచ్ చింత ఝాన్సీ, పులిజాల అశోక్, లక్ష్మయ్య, పరశురాము, కేవీపీఎస్ నాయకులు జగన్, రాములు, వీరయ్య, రామస్వామి, శంకరయ్య, శ్రీకాంతు, మహేష్, పరమేష్ పాల్గొన్నారు.

మద్యం, పేకాటకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాలలు

• పాఠశాలలో మద్యం సీసాలు, సిగరెట్లు, పేకాట పత్తాలు దర్శనం
• ఇబ్బందుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు





నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని రాయిచేడు గ్రామ ప్రభుత్వ పాఠశాల మందు ప్రియులకు, పేకాట రాయులకు అడ్డాగా మారుతోంది. ప్రతినిత్యం రాత్రి ఎనిమిది దాటితే చాలు పాఠశాలలో మందు బాబులు బేటాయించి నెలకొంది వించి అక్కడే ఖాళీ బాటిల్లను వదిలి వేస్తున్న పరిస్థితి నెలకొంది రాయిచెడు గ్రామంలో విశాలమైన పాఠశాలతోపాటు గ్రామ పంచాయతీ కార్యాలయం ఈ ఆవరణంలో కొనసాగిస్తున్నారు. ఇక్కడి పాఠశాలలో పదిమంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుంచి 11గంటల వరకు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా ప్రతినిత్యం ఉదయం పాఠశాలకు వచ్చే గ్రామపంచాయతీ కార్మికులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మద్యం సీసాలు, వాటర్ బాటిల్, గ్లాసులు, పేకాట పత్తాలు, సిగరెట్లు, అగ్గిపెట్టెలు పాఠశాల గ్రౌండ్‌లో దర్శనమిస్తున్న పరిస్థితి దాపురించింది. ఇలా ఉంటే పాఠశాల ఆవరణం ఒక బార్ అండ్ రెస్టారెంట్‌గా మారే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు అంటున్నారు. ఇలాగే ఉంటే పాఠశాలలు కూడా ధాబాలుగా ఏర్పడే ప్రమాదం ఉంటుందని, ఇది రాయిచెడు పాఠశాల ఒక్కటే కాకుండా విశాలమైన ప్రదేశాల్లో ఉన్న పాఠశాలలో పరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికైనా పోలీసు సిబ్బంది రాత్రి సమయంలో ప్రతిరోజు పెట్రోలింగ్‌కి వచ్చినప్పుడు పాఠశాలల వైపు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

రహదారిని మెరుగు పరుచుకున్న ట్రాన్స్‌పోటర్స్





నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో వున్నా మద్యం గోదాముకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో ఆదివారం మద్యం తీసుకువెళ్లే మద్యం దుకాణం యజమానులు, ట్రాన్స్ పోటర్లు రూ.20వేలు చందాలు వేసుకొని ఆదివారం రహదారిని మెరుగుపరుచుకున్నారు. నాగర్‌కర్నూల్ - జడ్చర్ల ప్రధాన రహదారి నుండి తిమ్మాజిపేటలోని మద్యం గోదాంకి వెళ్లేదారి ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వాన్నంగా మారడం గుంతలు గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన ఉమ్మడి జిల్లాలోని మద్యం దుకాణం యజమానులు స్పందించి ఒక్కొక్కరుగా చందాలు వేసుకొని రూ.20వేలు జమ కావడంతో టిప్పర్లతో మొరం వేయించి డోజర్‌తో చదను చేయించారు. అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోయినా మద్యం దుకాణాల యజమానులు ట్రాన్స్ పోటర్లు రోడ్డును మెరుగుపరచుకోవడం విశేషం. అదే రహదారిలో వెళ్లే ఆర్టీసీ బస్సుకు, ఆటోలకు, వాహన చోదకులకు ఉపయోగకరంగా మారింది.

ఆత్మ గౌరవ సభకు భారీగా తరలిన నాయకులు





నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన మాలల ఆత్మగౌరవ సభకు మండలం నుండి మాలలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రావు మాట్లాడుతూ మాలల సైన్యం ఐక్యంగా ఉద్యమించాలని.. మాలల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కంటం మనోహర్ రావు, మాల మహానాడు మండల అధ్యకుడు అల్లాడి నాగేష్, కంతం వెంకటేష్, కంతం విజయ్, సాల్వాది శేఖర్, కొండం సురేష్, సాల్వాది నాగరాజు, బండి శ్రీకాంత్, కంతం రాములు, ఏకుల చిన్న కృష్ణ, నీరటి బాలస్వామి, పానది శ్రీను, నీరటి బాలరాజు, కొప్పులకృష్ణయ్య, పానది బాలకృష్ణ, అల్లాడి అర్జున్, నీరటి ఆనంద్, కొండం కృష్ణయ్య, కొప్పుల బాలస్వామి, నీరటి సంజన్న, కొండం ఈశ్వర్, కొండం జంగయ్య, పబతి శ్రీను, సాల్వాది నిరంజన్, గోరటి చందు, జకినాలపల్లి వెంకటి, లకుమాల వెంకటయ్య, సాల్వాది శ్రీను, సాల్వాది శ్రీను, సాల్వాది అంజి, సాల్వాది పెద్ద బాలయ్య, సామ పరమేష్, మేకల రాంచంధర్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు ఆదివారం మండల కేంద్రంలోని జటప్రోలు, పెంట్లవెల్లి గ్రామాల మాలలు అధిక సంఖ్యలో కదిలారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ కులాభివృద్ధిలో భాగంగా ఈ మహాసభ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ్, ఎర్ర శీను తదితరులు పాల్గొన్నారు.

మోడీ స్క్రిప్టు సుప్రీంకోర్టు తీర్పు

• సీనియర్ జర్నలిస్టు, బుద్ధ ప్రాజెక్టు ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య
• మాల, మాదిగల మధ్య చిచ్చు రేపుతున్న కేంద్రం
• మాలల ఐక్య ఉద్యమాలతో మోడీ మెడ వంచుతాం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మనుధర్మ విధానాలను అమలు చేస్తున్న భారత ప్రధాని మోడీ స్క్రిప్టును సుప్రీంకోర్టు చీఫ్ జడ్జ్ చంద్ర చూడు తన తీర్పు ద్వారా ప్రకటించారని సీనియర్ జర్నలిస్ట్, బుద్ధ ప్రాజెక్టు ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య అన్నారు. మాల, మాదిగల మధ్య చిచ్చులేపి రాజకీయ పబ్బం కడుపుకునే బీజేపీ విధానాలపై మాలలు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదాన ప్రాంగణంలో ఏర్పాటుచేసన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇక్కడ జరుగుతున్న మాలల ఆత్మగౌరవ సభ ఈ సామాజిక వర్గానికి దిశా దశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వేలాదిగా తరలివచ్చిన మాల జాతికి చెందిన ప్రజలు నాయకులకు భరోసా ఇచ్చే విధంగా ఉందన్నారు. మాలలంటే మంచివారు నీతి నిజాయితీ. కలిగిన వారు మోసం అనేది తెలియని వారన్నారు. మనువాద పాలకులు అంబేద్కర్‌ను మాలలకే పరిమితం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగానే మాదిగలకు అన్యాయం జరిగితే 75ఏళ్ల స్వతంత్ర దేశంలో ఎందుకు సమీక్ష చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఆత్మగౌరవ సభ కన్వీనర్ డాక్టర్ మాణిక్యాల చిన్నయ్య మాట్లాడుతూ మాలలను దొంగలుగా చిత్రీకరిస్తూ పబ్బం కడుపుకునే పాలకులను తరిమికొట్టే రోజు వచ్చిందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు రాగానే అత్యంత ఉత్సాహంగా పెద్ద మాదిగగా పనిచేస్తానని రిజర్వేషన్లను అమలు చేస్తానని ప్రకటించడం ఎంతవరకు సభమన్నారు. రిజర్వేషన్ల విషయంలో నాడు చంద్రబాబు ఆజ్యం పోస్తే నేడు ఆయన శిష్యుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నా రని మండిపడ్డారు. మాలుల చైతన్య పోరాటల ద్వారా రిజర్వేషన్ ప్రక్రియను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మన ముందుందని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామ రమేష్, ఉపాధ్యాయులు కృష్ణ, దిగంబర కాంబ్లే ఎమ్మెల్యేలు రాజేందర్, గౌతం పాల్, చిక్కుడు వంశీకృష్ణ, వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.



సోమశిల క్షేత్రాన్ని ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ సందర్శన



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం సోమశిల గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి, మహబూబ్‌నగర్ మాజీ ఎంపి జితేందర్ రెడ్డి తమ మిత్రులతో కలిసి 3గంటల పాటు శ్రీశైలం దారిలో క్రూయిజర్ లాంచీలో ప్రయాణించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ వారికి ఏర్పాట్లను కల్పించి వారితో కలిసి లాంచీలో ప్రయాణించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మైసమ్మకు మొక్కు చెల్లించుకున్న డీసీసీబీ చైర్మన్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు డీసీసీబీ చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం మైసమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్, మైసమ్మ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు యాదవ్, ఆలయ ఈవో రామశర్మ స్వాగతం పలికారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేంద్ర గౌడ్, చెన్నపురావుపల్లి మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

• మొక్కులు చెల్లించుకున్న భక్తులు..



మండల పరిధిలోని శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఉండి ఆదాయం రూ.80వేలు వచ్చినట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, రామశర్మలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని శివ(25) అనే యువకుడు శనివారం అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన అమ్మాయి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారని పలు కోణాలలో విచారణ జరుపుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలవాల్సి ఉంది.

గోండు బొబ్బిలి కొమరం భీమ్..

• తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లి విష్ణు మహారాజ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గోండు జాతి ముద్దుబిడ్డ గుండు బొబ్బిలి కొమరం భీమ్ అని తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లి విష్ణు మహారాజ్ అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ నినాదంతో పోరాటాలు చేసి వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపిన పోరాట యోధుడు కొమరం భీమ్ అని బొల్లె విష్ణు మహారాజ్ అన్నారు. రజాకారుల కు ఎదురొడ్డి గిరిజనుల కోసం పోరాడిన గిరిజన బిడ్డ కొమరం భీమ్ అన్నారు.

సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు



నవతెలంగాణ - క్రిష్టా

మురహరదొడ్డి నుంచి ముడుమాల గ్రామానికి వెళ్లే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో మురహరదొడ్డి గ్రామానికి చెందిన దుకాణం బాబు తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఆదివారం మండలంలోని మురహరదొడ్డి నుంచి ముడుమాల్ గ్రామానికి వెళ్లే దాదాపు రెండున్నర కిలోమీటర్ మేర రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. దీంతో పలు ప్రమాదాలు చోటుచేసుకోవడాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో పలు గ్రామాల రైతులు, ప్రజలు ఆయన్ని అభినందించారు. ఈ రోడ్డు మరమ్మతుల కోసం 30 ట్రిప్పుల మొరంను ట్రిప్పర్ల ద్వారా గ్రావెల్ జేసీపీ సహాయంతో మరమ్మతులు చేపట్టారు. దాదాపు రూ. లక్ష రూపాయల పైనే ఖర్చు చేసినట్లు తెలిపారు.గతంలో హైరోడ్ నుంచి మురాహరిదొడ్డి రోడ్డుపై ఏర్పడిన గుంతలను చదును చేసినట్లు తెలిపారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



నవ తెలంగాణ - నారాయణపేట

తల్లి, తండ్రి, గురువుల తర్వాత తమ బాధలు చెప్పుకునే వారు ఎవరంటే అది స్నేహితులు మాత్రమే అని నిరూపించారు. నారాయణపేట మండలం తిరుమలపూర్ గ్రామంలో తమ స్నేహితుడు కావలి అనిల్ అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందాడు. ఆ కుటుంబం బాధల్లో ఉందని తెలుసుకొనిస్నేహితులు తమకు తోచిన కొంత ఆర్థిక సహాయం రూ.36 వేల నగదును కావాలి అనిల్ భార్య లక్ష్మి కి ఆది వారం అందించారు. ఈ కార్యక్రమంలో బీ.అంజి, నరేష్, శ్రీకాంత్, బీ.నరేష్, జగదీష్, అంజి, శ్రీశైలం, నరేష్ మరికొంతమంది మిత్రులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం





నవ తెలంగాణ - ఊట్కూర్

సాక్షమ్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో శంకర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా శిబిరంలో కంటిచూపు లోపం ఉన్న వారిని వైద్యులు131 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీటిలో 36 మందికి కంటి లోపం ఉందని గుర్తించారు. వీరికి సోమవారం ఆపరేషన్ చేయడం జరుగుతుందని వైద్యులు గుర్తించడం జరిగిందని వైద్యులతో పాటు స్థానిక మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి తెలిపారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి కంటి ఆపరేషన్ నిమిత్తం శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమం స్థానిక మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి , వైద్యులు ఎడవెల్లి,పెద్దపొర్ల , చిన్న పొర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పునరాలోచించి..
మూడు డీఏలను విడుదల చేయాలి : తపస్

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకొని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీసం మూడు డీఏలు ప్రకటించాలని తపాస్ గౌరవాధ్యక్షులు మల్లికార్జున్, అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఐదు వాయిదాల కరువు భత్యం (డీఎ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరం అని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రాగానే సకాలంలో బకాయి పడిన మూడు డీఎ లను విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొని అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ఓపిక పట్టామని, మరో రెండు వాయిదాలు బకాయి పడడంతోఅసంతృప్తి వ్యక్తం చేశారు. తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటించి సీఎంతో చర్చల అనంతరం కనీసం రెండు డీఏ లైనా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క వాయిదాను మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పై ఫిర్యాదు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఆదివారం భారత రాష్ట్ర సమితి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఆశా ప్రియా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పై ఫిర్యాదు చేశారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ లపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం పాటు తిట్టడం, నానా బూతులు మాట్లాడడంతో బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం సభ్యులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు గిరిజన గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ - ధన్వాడ

ఈ నెల 28 నుంచి 31 వరకు మహబూబ్‌నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్లో జరగబోయే 43 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ కోకో బాల బాలికల పోటీలకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఒకేషనల్ మొదటి సంవత్సరం చదువుతున్న వీ.శ్రీకాంత్ ,డీ. అరుణ్‌లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టు తరపున పాల్గొ నేం దుకు ఎంపికయ్యారు. వీరు గతకొన్ని రోజులుగా బిజినపల్లి లో జరుగుతున్న ఖో ఖో క్యాంపులో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు. ఈ క్రీడాకారుల ఎంపికకావడం పట్ల ప్రిన్సిపాల్ రాజారాం , వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య నాయక్ , పీఈటీ ఆంజనేయులు , హౌస్ మాస్టర్ పురుషోత్తం , ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

సీపీఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

సీపీఆర్ హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ - సీపీఆర్ శిక్షణను సద్వినియం చేసుకొని గుండెపోటు బారిన పడిన వ్యక్తుల ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్పీ కాన్ఫరెన్స్ హాలులో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణుల బృందంచే సీఎఆర్ శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్న సమయంలో వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు అత్యవసర ప్రక్రియనే సీపీఆర్ అని అన్నారు. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానం అని, తక్షణ హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చని అన్నారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా మెదడు ఇతర అవయ వాలకు రక్తాన్ని ప్రసారం చేయడానికి చాలా అసమర్థంగా కొట్టుకున్నప్పుడు, గుండె ఆగిపోయినప్పుడు ఇది ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయపడుతుందని అన్నారు. ప్రజలతో మమేకమై ఉండే అధికారులు , పోలీసు ఉద్యోగులు , సిబ్బంది సీపీఆర్ శిక్షణ తీసుకొని తమ చుట్టు పక్కలలో ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఈ ప్రక్రియ చేయడంతో వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ సీపీఆర్ అనేది అత్యవసర సమయంలో హాస్పిటల్‌కి వెళ్లేలోపు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్న, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సీపీఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీపీఆర్ నేర్చుకోవడం పోలీసులకు చాలా ఉపయోగపడుతుందని, ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పలేమని అన్నారు. నిత్యం పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారని ఎక్కడైనా ఆపద వస్తే వెంటనే వెళ్లేది పోలీసులే, తర్వాత (108) డాక్టర్లను అని, ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకుంటే తప్పకుండా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామని సూచించారు. నారాయణపేట జిల్లాలో హార్ట్ ఎటాక్ తో ప్రాణాలు పోకుండా చూడాలని, సీపీఆర్ ప్రతి ఒక్కరూ నేర్చుకుని పక్కవారికి నేర్పించాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదం జరిగినప్పుడు తలకు బలమైన గాయమైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, కాలిన వ్యక్తిని కాపాడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటిలో మునిగినప్పుడు వ్యక్తిని బయటికి తీసినప్పుడు, గొంతులో సరం పడినప్పుడు, చిన్నపిల్లలు నోటిలో అనుకోని వస్తువులు పెట్టుకున్నప్పుడు తదితర విషయాలపై డాక్టర్‌ని అడిగి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కోరారు. ఢిల్లీ వైద్య బృందం డాక్టర్ రాకేష్, అనిల్ మిశ్రా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ అడిగిన వాటికి సంబంధించిన సమస్యలను కానిస్టేబుళ్లను పిలిపించి వారి ద్వారా స్వయంగా చూపిస్తూ సమస్యలను నివృత్తి చేశారు. అనంతరం సీపీఆర్ అనేది ఛాతీ కుదింపులతో కూడిన అత్యవసర ప్రక్రియ, ఇది తరచుగా కృత్రిమ వెంటిలేషన్‌తో కలిపి లేదా నోటి నుంచి నోటిని మాన్యువల్‌గా చెక్కుచెదరకుండా మెదడు పనితీరును మాన్యువల్‌గా కాపాడే ప్రయత్నంలో ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి తదుపరి చర్యలు తీసుకోబడుతుందని చూపించారు. శిక్షణలో ఎవరైనా వ్యక్తి అపస్మారక స్థితిలో కింద పడిపోయినప్పుడు ఆయనకి చాలామంది ఉద్యోగులకు సీపీఆర్ ఎలా చేయాలనే దానిపై బొమ్మల ద్వారా చేసి చూ యించారు. స్వయంగా ఎస్పీ సీపీఆర్ ప్రక్రియను చేసి చూ యించారు. ఈ కార్యక్రమంలో డీ ఎం హెచ్ ఓ డా. కె. సౌభా గ్య లక్ష్మి, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, రామ్‌లాల్, రమేష్, జిల్లా పోలీసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





బొమ్మన్‌పాడులో ..సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని బొమ్మన్‌పాడ్ గ్రామంలో ఆదివారం సీపీఐ (ఎం) జిల్లా 3వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ ముఖ్య వక్తగా హాజరై మట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో కమ్యూనిస్టుల గాలి వీస్తోందన్నారు. ఈ మధ్య కాలంలో శ్రీలంకలో కమ్యూ నిస్టులు అధికారంలోకి వచ్చారని, నేపాల్‌లో కమ్యూనిస్టులు బలంగా ఉన్నారని అన్నారు.1948 కంటే ముందు చైన మన దేశం కంటే వెనుకబడిన దేశం నేడు ప్రపంచపుఅగ్రరాజ్యంతో సమానంగా ఎదిగిందన్నారు. చైనా దేశం అభివృద్ధి కావడానికి ప్రధాన కారణం అక్కడ కమ్యూనిస్టులు అధికారంలో ఉండడం వల్లనే సాధ్యమైందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి జీ. వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు బాల్‌రామ్ మట్లాడారు. జిల్లా నాయకులు బొమ్మన్‌పాడ్ బాల్‌రాం,ఎం. బాలప్ప అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జీ. దస్తప్ప కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టారు.

ఈ సమా వేశంలోసీపీఐ(ఎం) జిల్లా నాయకులు కాశప్ప, నరహ రిలతో పాటు 50 మంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







అధ్వానంగా రహదారులు

- ఇబ్బందుల్లో ప్రయాణికులు, వాహనదారులు
- రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, వాహనదారుల వేడుకోలు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఆయా గ్రామాల ప్రధాన రోడ్లు అధ్వానంగా మారాయి. గట్టు మండలంలోని గ్రామాలలో గట్టు మండల కేంద్రానికి కానీ ఇటు ఐజ మల్లకల్ గద్వాల్ ఇతర గ్రామాలకు వెళ్లాలంటే రోడ్లు అధ్వానంగా మారడంతో నరకం అనుభవించే పరిస్థితి ఏర్పడుతుంది. మండల కేంద్రానికి బ్యాంకు , పోలీస్ స్టేషన్ , తహసీల్దార్ ఆఫీస్ , మండల పరిషత్ కార్యాలయం, మహిళా భవనానికి వెళ్లాలంటే.. వివిధ గ్రామాల నుంచి గట్టుకు రావాలంటే రోడ్లు బాగోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు కిలో మీటర్లు వెళ్లే రహదారి కూడా దాదాపు అర్ధగంటకు వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇలా వెళ్లాలంటే చాలా భయమేస్తుందని అంటున్నారు. అసలే వర్షాకాలం రోడ్లోని గుంతలు గుంతలుగా మారి ఆర్ ఆ గుంతలోని నీరు ఆగి ఎటువెళ్లలో పరిస్థితి అర్థం కాక రోడ్డు ప్రమాదాల్లో కిందపడి కాళ్లు చేతులు విరిగే అవకా శాలు లేకపోలేదు. గర్భిణులు మండల కేంద్రం లోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా కేంద్రం లోని ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలంటే నరకం యాతన పడాల్సి వస్తుందని ప్రయాణికులు, వాహనదారులు పేర్కొంటున్నారు. ఇలా ప్రతిరోజు గర్భిణులు వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రా నికి 102 వాహనంలో రావాలంటే రోడ్లు బాగా లోపల నరకం రావాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని ఆయా గ్రా మాల నుంచి మండలం కేంద్రానికి చేరుకోవాలంటే రోడ్లు అధ్వానంగా మా రాయి. సొంత పనుల నిమిత్తం ఐజ , గద్వాల్ వెళ్లాలంటే అంతే దారు ణమైన పరిస్థితి నెలకొంది. బల్గేరా నుంచి మాచర్ల గట్టుకు వెళ్లాలంటే మరీ రోడ్డు ఈవర్షాల వల్లమరి దారుణంగా తయా రయ్యాయి. అధికారులు స్పందించి రోడ్లన్నీ బాగు చేయా లని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

నరకయాతన..



గట్టు మండలంలోని రోడ్లు బాబు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తుంది. రోడ్లకు గుంతల పడిన చోట మట్టిని వేయాలి. రోడ్లు అధ్వానంగా తయారు కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.

- వీ.వీ నరసింహ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి.

అధికారులు స్పందించాలి..



గట్టు మండలం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. ఏదైన ప్రమాదం సంభవిస్తే మృతి చెందడంతో పాటు క్షతగాత్రులుగా మారే అవకాశాలు లేకపోలేదు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలి.

- నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి

అదమరిస్తే అంతే సంగతులు..!

- కాలువపై విరిగిపడ్డ ఇనుప గ్రిల్
- గుంతలమయంగా రోడ్డు ..
- సూచిక బోర్డులు ఏర్పాటు చేయని వైనం
- పట్టించుకోని అధికారులు, పాలకులు



నవ తెలంగాణ - క్రిష్టా

కృష్ణ మండలంలోని హిందూపూర్ గ్రామం నుంచి వెళ్లే 150వ జాతీయ రహదారి కున్సీ గ్రామం వద్ద ఉన్నరైల్వే అండర్ బ్రిడ్జిలో వర్షపు నీరు పారేందుకు ఏర్పాటు చేసిన కాలువపై వేసిన ఇనుప గ్రిల్ కాలువలో విరిగిపడింది. దీంతో అటుపైపు వెళ్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. ఈ జాతీయ రహదారి నుంచి రాయచూర్ - యాదగిరి , గుల్బర్గా వైపు రోజు వందలాది వాహనాలు వందల టన్నుల భారంతో రాకపోకలు కొనసాగుతుంటాయి. అయితే కున్సీ గ్రామ పక్కనే ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద వేసిన సీసీరోడ్డు నాసిరకంగా వేయడంతో వేసిన రెండు సంవత్సరాలలోపే కంకర తేలి గుంతలమయంగా మారింది. దీంతో తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్న పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు మధ్యలో ఉన్న కాలువపై వేసిన ఇనుప గ్రిల్ విరిగి కాలువలో పడి దాదాపుగా రెండునెలలు కావస్తున్న ఇటువైపు ఏ అధికారి, పాలకులు అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఈ ప్రాంతంలో సూచక బోర్డులను ఏర్పాటు చేయలేదని, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ ప్రమాదం చోటుచేసు కోక ముందే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. అయితే అధికారులు ఈ విషయమై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

ప్రభుత్వం ఉద్యోగులకు ..
ఒక డీఏ ప్రకటించడం విడ్డూరం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు ఒక్క డీఏ ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక డీఏ ప్రకటన తో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొలిందని అన్నారు. ఐదు వాయిదాల కరువు భత్యం డీఏ పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరం అన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డీఏ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డీఎల కు ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు హుసేని, కొత్త వెంకటేష్, ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
సోమవారం అక్టోబర్ 28, 2024 www.navatelangana.com

నీటి సంరక్షణ అందరి బాధ్యత

- జలశక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల



నవతెలంగాణ - ధరూర్

నీరు మన జీవనాధారమని, నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని జలశక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల అన్నారు.ఆదివారం కేటీదొడ్డి రైతు వేదికలో ఏర్పాటు చేసిన జలశక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారిశక్తి సే జలశక్తి అనే ఇతివృత్తంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వర్షపు నీటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో వర్షపాతం చాలా తక్కువగా ఉన్నందున నీటి కొరత తలెత్తకుండా ప్రజలు నీటిని పరిరక్షించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు ఏమిటో తెలుసుకొని, వాటికి ఉత్తమమైన పరిష్కార మార్గాలను సూచించారు. రాబోయే ఐదు సంవత్సరాలలో నీటిని సంరక్షించడానికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమని అన్నారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచుకోవాలన్నారు. సాగు కోసం రైతు సమూహాలకు బోరు బావుల రీచార్జ్ సౌకర్యం అందించడం ముఖ్యమని వివరించారు. నీటి వృథా నివారించేందుకు సరైన నీటి చానెల్స్ నిర్మించాలన్నారు. ముఖ్యంగా మహిళలు భాగస్వామ్యంపై ఈ కార్యక్రమంలో ముందుండి నీటి ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని అన్నారు. చెట్లు పెంచడం, వివిధ రకాల పండ్ల తోటలను పెంచాలని సూచించారు. సహజ వనరులను సమర్ధవంతంగా వినియోగించడం ద్వారా ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడగలమని అన్నారు. నీటిని వృథా చేయకుండా, అవసరానికి తగిన విధంగా మాత్రమే ఉపయోగించాలని సూచించారు.ఈ సందర్భంగా నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఏర్పాటు చేసిన పండ్ల తోటల పెంపకం ఉద్యాన వనాన్ని సందర్శిం చారు. ఈ సమావేశంలో జల శక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్ మధుసూదన్, డీఆర్డీఓ నర్సింగ్ రావు, అడిషనల్ డీఆర్ డీ ఓ నరసింహ, స్వయం సహాయక సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్..
విధానాన్ని అమలు చేయాలి

- కొమ్ముల ప్రవీణ్ రాజ్



నవతెలంగాణ - గట్టు

ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ అన్నారు. గత కొన్ని రోజులుగా టీజీఎస్పీ కానిస్టేబుల్స్ కుటుంబీకులు కానిస్టేబుల్స్ చేస్తున్న ధర్నాకు తీన్మార్ మల్లన్న జోగులాంబ గద్వాల జిల్లా టీం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ రక్షకులకు రక్షణ కరువై ఎన్నో సంవత్సరాలుగా నష్టపోతున్న పోలీస్ కానిస్టేబుల్ 'కార్మిక' కుటుంబాలు డిమాండ్ చేస్తున్న అంశాలు.. 'ఒకే రాష్ట్రం ఒకే పోలీస్' విధానాన్ని అమలు పరచడం, ఒకే పనిపై వాళ్లని నియమించడం, వారికి ఎనిమిది గంటల పని విధానాన్ని కల్పించడం, కానిస్టేబుల్స్‌నీ వివక్షకు గురిచేయకుండా, అనైతిక బానిసత్వం నుంచి విముక్తి కలిగించి వృత్తిపరంగా గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించాలనీ అన్నారు. కుటుంబానికి దూరంగా ఉంచి, వారి పిల్లల భవిష్యత్తుకి ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ కుటుంబాన్ని, ప్రభుత్వాన్ని కాపాడే పోలీస్ వ్యవస్థలోని కానిస్టేబుల్ కుటుంబాలకి రక్షణ కరువైందని, సమకాలీన సమాజంలో ప్రాధాన్యత లేని ఈ బెటాలియన్ పోలీస్ వ్యవస్థ నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో బెటాలియన్ స్పెషల్ పోలీస్ వ్యవస్థను రద్దు చేసి 'ఏక్ స్టేట్ -ఏక్ పోలీస్' విధానం తీసుకొని రావడం ద్వారా కానిస్టేబుల్‌ల కుటుంబాల జీవితాల్లో గుణాత్మక మార్పులు సాధ్యం అవుతాయని అన్నారు. అదేవిధంగా టీజీఎస్పీ కానిస్టేబుల్స్ హక్కులకై ధర్నా చేస్తుంటే వాళ్లని భయభ్రాంతులకు గురిచేస్తూ 39 మందిని దాంట్లో 38 బీసీ,ఎస్టీ,ఎస్సీ,మైనార్టీ కానిస్టేబుల్ సస్పెండ్ చేస్తూ ఒకే ఒక్క రెడ్డి కానిస్టేబుల్ ని సస్పెండ్ చేయడం ఒక రకంగా ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ టీజీఎస్పీ కానిస్టేబుళ్లను భయంభ్రాంతులకు గురి చేయడమేనని కొమ్ముల ప్రవీణ్ రాజ్ అన్నారు. మనదేశంలో కర్ణాటక తమిళనాడు హిమాచల్ ప్రదేశ్ కొన్ని రాష్ట్రాలు ఏ స్టేట్ పోలీస్ విధానం అమలు చేస్తున్నారు కాబట్టి తక్షణమే సస్పెండ్ గురైన వారిపై సస్పెన్స్‌ను ఎత్తివేయాలని అదేవిధంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నీల నర్సింహులు, తీన్మార్ మల్లన్న టీం కేటి దొడ్డి మండల్ కన్వీనర్ తిరుమలేష్, కేటీదొడ్డి మండలం కో కన్వీనర్ సురేష్, మల్దకల్ మండల కన్వీనర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గట్టు మండల కేంద్రంలో ..
ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం



నవతెలంగాణ - గట్టు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో 30న మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేసేందుకు సోమవారం గట్టు మండలం కేంద్రంలో ఉదయం 11:30గంటలకు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఆదేశాల మేరకు.. ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గట్టు మండ లంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

భారీగా పెరిగిన వంటనూనెల ధరలు

- ఆందోళనలో సామాన్య ప్రజలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దీపావళి పండుగకు ముందు వంటనూనెల ధరలు అమాంతం పెరిగాయి. దీంతో సామాన్య ప్రజలుఆందోళనకు గురవుతున్నారు. గత నెలలో రూ.100గా ఉన్న లీటర్ పామాయిల్ ధర రూ.137కి చేరగా, సోయాబీన్ రూ.120 నుంచి రూ.148, సన్ఫ్లవర్ రూ.120 నుంచి రూ.149, ఆవ నూనె రూ.140 నుంచి రూ.181, వేరుశనగ నూనె రూ.180 నుంచి రూ.184 మేర పెరిగాయి. దేశీయంగా నూనె గింజల సాగు పెద్దగా లేకపోవడం, దిగుమతి సుంకాల పెంపుతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. కొత్త పంట వచ్చే వరకూ ధరలు దిగిరావని అంచనా వేస్తున్నారు. ఏదేమైనా దీపావళి పండుగను ఎలా జరుపుకోవాలని సామాన్య ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.



అంధుల పాఠశాలలో ఖగనాథ్‌రెడ్డి జన్మదినం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి కుమారుడు ఖగనాథ్‌రెడ్డి జన్మదినాన్ని అంధుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రం లోని అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్న దానం చేశారు. అందుల విద్యార్థులు మాజీ వైస్ ఎంపీపీ కుమారుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌కటింగ్ అనంతరం విద్యార్థులకు అన్నదాన చేశారు. ఈ వేడుకలలో అంధుల పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న..
మెడికల్ షాప్‌లు

- బినామీల పేర్లతో మెడికల్ షాపులు
- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు..
- బ్రాండెడ్ పేరుతో నాసిరకం ట్యాబ్లెట్స్ అమ్మకాలు
- ఏటా కోట్లల్లో వ్యాపారం
- ధనార్జనే ధ్యేయంగా యాజమాన్యాలు
- నిబంధనలు గాలికి..
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు పుట్టుకొస్తున్నాయి..దాదాపు 100 మెడికల్ షాపులున్నట్లు తెలుస్తోంది. ఇందులో 70శాతానికి పైగా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనలు బేఖాతర్ చేస్తున్నారు. వాస్తవానికి మెడికల్ షాపు నెలకొల్పాలంటే ఫార్మసీ కౌన్సిల్లో రిజిష్టర్ అయి ఉండి బీఫార్మసీ, డీఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి. దీంతో పాటు దాదాపు 4వేల చాలన్లను అసిస్టెంట్ డైరెక్టర్ పేరున డీడీ కొంత మొత్తంతో తీయాల్సి ఉంటుంది. షాపు పెట్టిన తర్వాత కూడా ఫార్మసీ ఉత్తీర్ణులైన వారు మాత్రమే మందులను విక్రయించాల్సి ఉంటుంది. జిల్లా కేంద్రంతో పాటు అల్లంపూర్, అలంపూర్ చౌరస్తా, ఉండవెల్లి, మానవ-పాడు, ఎర్రవల్లి చౌరస్తా, ఇటిక్యాల, మల్దకల్, ఐజా, కేటి దొడ్డి, ధరూర్, గట్టు మండలాలలోని మెజార్టీ మెడికల్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. మందుల కోసమని ప్రిస్క్రిప్షన్ పట్టుకెళ్తే అందులో ఏముందో చదవడానికి కూడా రాని భాషలో రాస్తారు. కొందరికి మొదటి అక్షరం తప్పా ఇంకేమీ అర్థంకాదు. మరికొందరికి రోగి చెప్పే లక్షణాలు అర్థం చేసుకుని ఇవ్వడం తప్ప మరోటి తెలియదు. ఇంకొందరికి అన్నీ తెలిసినా బ్రాండెడ్ పేరిట నాసిరకం అంట గట్టి అడ్డగోలుగా దండుకోవ డమే తెలుసు. డాక్టర్ రాసి చ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. గద్వాల పట్టణంలోని మెజార్టీ మెడికల్ షాపుల్లో ఇదేపరిస్థితి ఉన్నా. అధికారులు పట్టించుకోవడం లేదు. చాలాచోట్ల కనీస అర్హతలులేని వ్యక్తులు ఇత రుల పేరిట అనుమతులు తీసుకుని దుకాణాలు నడిపిస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది.గద్వాల పట్టణంలోని మెజార్టీ మెడికల్షాపుల్లో ఇదే పరిస్థితి ఉన్నా, అధికారులు పట్టిం చుకోవడం లేదు. చాలాచోట్ల కనీస అర్హతలులేని వ్యక్తులు ఇత రుల పేరిటఅనుమతులు తీసుకుని దుకాణాలు నడిపి స్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావి స్తోంది. ఒక ట్యాబ్లెట్ మనిషి ప్రాణాలను నిలబెడుతుంది. అవస్థతో బాధపడే రోగికి ఉపశమనం కల్గిస్తోంది. జిల్లా కేంద్రంలోని కొన్ని మెడికల్ షాపులకు ఇదేవరంగా మారింది.

అనుమతులు ఒకరివి.. బిజినెస్ మరొకరిది..

అనుమతులు ఒకరి పేరుపై తీసుకొని మరొకరు వ్యాపారం నిర్వహిస్తున్నారు. షాపుల్లో మాత్రం కేవలం సర్టిఫికెట్ మాత్రమే కన్పిస్తుంది తప్పా ఆ వ్యక్తి కన్పించదు. ఏడాదికి ఇంతా అని నిర్వాహకులు ఫార్మసీ సర్టిఫికెట్ ఇచ్చిన వ్యక్తికి మూట ముట్టచెప్తున్నారు. ఐదేళ్లకోసారి సర్టిఫికెటు రెన్యూవల్ చేయాల్సి ఉన్నా చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదంతా. బహిరంగ రహస్యమేనన్న తనిఖీలు చేసే వారు కరువయ్యారు. కొందరైతే కిరాణ దుకాణాల తరహాలో గ్రామాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. చాలామంది తమ షాపుల్లో టెన్త్, ఇంటర్ చదివిన వారిని తక్కువ వేతనాలతో పనిలో కుదుర్చుకుంటున్నారు. కొందరు నిర్వాహకులతో పాటు పని చేసేవారు కూడా డాక్టర్లు రాసే ప్రిస్క్రిప్షన్ అర్థం కానీ పరిస్థితుల్లో ఉన్నారు. అయినా మందులిస్తున్న పరిస్థితి. ఒక్కోసారి ఏం రాస్తారో తెలియక ఒక మందుకు బదు లు మరో మందులిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.



ఆస్పత్రికి అనుబంధంగా ఏర్పాటు చేసి తమ దుకాణాల్లోనే లభించేటటువంటి కంపెనీల మందులను విక్రయిస్తున్నారు. ఇందుకోసం కొందరు వైద్యులతోనూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. మొత్తంగా రోగుల నుంచి అడ్డగోలుగా డబ్బులు దండుకుంటూ లక్షలు గడిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు..

డాక్టర్లు రాసే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందు లివ్వద్దని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చింది. మెజార్టీ మెడికల్ షాపుల్లోను బేఖాతర్ చేస్తున్నారు. మందుల చీటిల్లేకుండానే కిరాణ షాపుల్లో విక్రయిస్తున్నారు. ప్రైవేట్ అనుపత్రులకు అనుబంధంగా ఉన్న కొన్ని మెడికల్ షాపుల నిర్వాహకులు, సేల్స్ కౌంటర్ ఎక్కువగా ఉండే యజ మానులు మరో అడుగు ముందుకేస్తున్నారు. చిన్న చిన్న ఫార్మసీ కంపెనీలతో మాట్లాడుకొని మందుల షీట్పై తమకు నచ్చినట్లు ఎంఆర్పీ వేయిస్తున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. అందుకే కొన్ని మందులు ఆసుపత్రులకు అనుకొనిఉండే దుకాణాల్లో మాత్రమే లభ్యమవుతున్నాయి. డాక్టర్లతో ఆ మందులనే రాయించుకొని రోగుల నుంచి భారీగా దండుకుంటున్నారే ఆరోపణలు లేకపోలేదు. పై విషయంపై డ్రగ్ ఇన్స్పెక్టర్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందు బాటులోకి రాలేదు. ఇప్పటికైనా జిల్లా అధికా రులు స్పం దించి నిబం ధనలకు విరుద్ధంగా నడుస్తున్నా మందుల దుఖానాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

బీ.ఓ.ఏ పై దాడి సరికాదు ..

- ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత



నవ తెలంగాణ - వెల్దండ

ఐకేపీ సంస్థలో వీవోఏగా పనిచేస్తున్న కార్మికురాలిపై దాడీ చేయడం ఏమాత్రం సరికాదని ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత అన్నారు. వెల్దండ మండలం రాచూర్ గ్రామంలో ఐకేపీలో వీఓఏ గా పనిచేస్తున్న కొంగళ్ల హైమావతిపై దాడిని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న వీ ఓఏను శ్రీ దుర్గ సంఘం సమావేశంలో దాడీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. దాడీ చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలోని అన్ని గ్రామ సంఘాలలో పనిచేస్తున్న వీవోఏలు ఎక్కువగా సాయంత్రం, రాత్రి సమయాల్లోనే సంఘాలకు సమావేశాలు నిర్వహిస్తుంటారని, ఆ సమయాల్లోనే సభ్యులకు వీలుంటుంది కాబట్టి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాంక్ లోన్లు, స్త్రీనిధి లోన్ల సభ్యులకు ఇప్పించడం, వసూళ్లు చేయడం , మహిళా శక్తి ప్రోగ్రాం అన్ని కార్యక్రమాలను పై అధికారుల ఆదేశాలతో మహిళలకు చేరవేయడంలో రాత్రనకా, పగలనకా గ్రామస్థాయిలో పనిచేసేది వీవోఎ లు మాత్రమేనని అన్నారు. అటువంటి వీవోఏలకు కనీసం భద్రతకూడా లేకుండా బిక్కు బిక్కు మం టూ బతుకుతున్నారన్నారు. అధికారులు వీవోఏల సమస్యలను ఇకనైనా పరిష్కారం అయ్యేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాములు, సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయ కులు యాదగిరి, వీవోఏల జిల్లా కమిటీ నాయకులు చంద్రశేఖర్, రామస్వామి జంగయ్య, మండల అధ్యక్షులు జంగమ్మ వసంత, మణిపాల్ , జహేద, సీసీలు, వీఓఏలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో నాలుగు గేట్ల ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- ఇన్‌ఫ్లో 47 వేలు , ఔట్ ఫ్లో 57 వేలు



నవతెలంగాణ - ధరూరు

ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామంలో ఆదివారం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు అధికారుల సమాచారం మేరకు.. ఈ ప్రాంతం నుంచి 47 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.. అదే తరుణంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో నాలుగు గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి 16 వేల 700 60 క్యూసెక్కుల నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు. ఈ సందర్భంగా జల నిధి కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో 37, 605 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో 318.500 నీటిమట్టం ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులు వాటర్ లెవెల్ 5 టీఎంసీల 917 టీఎంసీల వాటర్ నిల్వ ఉంచుకొని దిగువ ప్రాంతానికి నెట్టెంపాడుకు 750 ఎడమ కాలువకు 1140 కుడికాలువకు 730 ప్యానకాలువకు బీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు తెలిపారు . జూరాల మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాకుండా కాలువలకు దిగువ ప్రాంతానికి మొత్తం మీద 57,304 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు జూరాల పీజేపీ అధికారులు తెలిపారు.

రైతులు, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రైతులు, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

ఆదివారం పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో బిఆర్ పార్టీ అధ్యక్షులు వేణు అధ్యక్షతన రైతంగ ప్రజా నిరసన సదస్సు సన్నాహక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన 420 హామీలు , అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు వయోవృద్ధులకు మహిళలకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఆటకెక్కించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ కు మించిన పథకాలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. 100 రోజులలో ఆరు గ్యారెంటీలు చేస్తామని డిసెంబర్ 9 నాటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు రైతుబంధు అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. రైతులకే రైతు భరోసా దిక్కు లేదంటే రైతు కూలీలకు , కౌలు రైతులకు ఇస్తామని రైతుల రోడ్లు దండుకొని రైతులను నట్టేట ముంచి వారిని అరిగోస పెడుతుందని అన్నారు. కుటుంబంలో ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని, వృద్ధులకు రూ.4000ల పింఛన్ ఇస్తామని, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి , దివ్యాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తామని చెప్పి తీరా మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు రైతు బంధు కోసం రూ.7500 కోట్లు కేటాయిస్తే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి ఆపిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే ఈ రాష్ట్ర బడ్జెట్ మూడింతలు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగ ప్రజా నిరసన సదస్సు ఏర్పాటు చేశామని , దీనికి ముఖ్య అతిథిగా పీ. హరీష్ రావు , మాజీ మంత్రులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప చెల్లుమనిపించేలా ఈ రైతాగ ప్రజా నిరసన సదస్సులో రైతు ,కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా లోకం, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు రఘుపతి రెడ్డి , మన్నెపు రెడ్డి, అమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి , నాగేంద్ర యాదవ్, శేఖర్ గౌడ్ , మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్..
కేటీఆర్ ఇంటిపై పోలీసులతో దాడి దుర్మార్గం

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై రాష్ట్ర ప్రభుత్వం పోలీ సులతో దౌర్జన్యంగా దాడీ చేయడాన్ని బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కేటీఆర్ పై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక డైవర్ట్ పాలిటిక్స్ కు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం దాడులకు కోరు కుంటున్నారు. కారణం, వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు.? ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం కుట్రపూరితనం అన్నారు. ఎక్కడ ఎదో జరిగితే అది కేటీఆర్ కి ఏం సంబంధం అని ప్రశ్నించారు. రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్న పోలీసులకు పట్టడం లేదని అన్నారు. రేవంత్ సోదరుల ఇళ్ళపై పోలీసులకు ఇలాగే చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే మీరు ఈ విధంగా ప్రవర్తించడం వ్యవస్థకు మంచిది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకం అన్నారు. పై నుంచి మోడీ, అదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపి స్తున్నారన్నారు. చిల్లర దాడులు మమ్మల్ని బయపెట్టలేవన్నారు. మాకు అరెస్టులు కొత్త కాదని, ఎఫ్ఐఆర్, సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులు సహజమేనని అన్నారు. ప్రతిపక్ష నేతగా ప్రజల్లో కేటీఆర్‌కి వస్తున్న ఆదరణ తట్టుకోలేకే దాడులు చేస్తున్నారన్నారు. వరదల సందర్భంగా భౌతిక దాడులు చేస్తేనే ఎం కాలేదని ఇప్పుడు పోలీసులను వాడుతున్నారన్నారు.ప్రజా గొంతుకైన కేటీఆర్‌కి సమాధానం చెప్పలేక చిల్లర వేషాలు వేస్తున్నారని అన్నారు. పొంగులేటి ఇంట్లో విదేశీ వాచీల వ్యవహారం ఎటు పోయిందని ప్రశ్నించారు. మంత్రుల ఇళ్లల్లో సోదా చేస్తే మీరనుకున్నయి దొరుకుతాయని,

ఎన్ని కుట్రలు చేసినా తమ పజా పోరాటం ఆగదని, ప్రజలే కేటీఆర్‌ని రక్షించుకుంటారని, సెక్యూరిటీ లేకుండా వస్తే కేటీఆర్, రేవంత్ చరిష్మా తెలుస్తుందని, తెలంగాణలో గృహప్రవేశానికి దావత్‌లు జరగడం సర్వ సాధారణమని అన్నారు.లేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూడడం దుర్మార్గం అన్నారు. మీరు ఎంత దుర్మా ర్గానికి దిగజారినా..కేటీఆర్ ఇమేజ్ పెరుగుతుంది తప్పా తగ్గదని అన్నారు.

రోడ్డు కిరువైపులా కంపచెట్ల తొలగింపు..



నవతెలంగాణ - వెల్దండ

మండలంలోని పోతే పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు కిరువైపులా కంపచెట్లు , పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుపైకి వాలుతున్నడంతో గ్రామం మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తన సొంత ఖర్చులతో పోతే పల్లి గ్రామం నుంచి కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామం వరకు ఆదివారం జేసీబీ సహాయంతో చెట్లను తొలగించారు. పోతేపల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డు కు ఇరువైపులం చెట్లు భారీగా పెరగడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఉందని గ్రహించి చెట్లులను తొలగించడంతోపాటు గుంతలుగా మారిన రోడ్డులో మట్టి పోయించారు.